www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు


తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 28 | గురువారం | 29 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు ఇష్టానుసారంగా కాంగ్రెస్ నాయకులు



3



## శిశు విక్రయాల ముఠా

# గుట్టురట్టు

- ఒక్కో శిశువును రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షలకు అమ్ముతున్నట్లు తేలింది
- నిందితులపై గతంలో శిశు విక్రయాల కేసులు ఏమైనా ఉన్నాయా ఆరా
- సూర్యాపేట జిల్లాలో సంతానం లేక కష్టాల్లో ఉన్న దంపతులను లక్ష్యంగా చేసుకుని, వారి వివరాలను సేకరించి పిల్లలను విక్రయిస్తున్న ఓ చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాను సూర్యాపేట పోలీసులు గుట్టు రట్టుగా చేశారు.

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : సూర్యాపేట జిల్లాలో సంతానం లేక కష్టాల్లో ఉన్న దంపతులను లక్ష్యంగా చేసుకుని, వారి వివరాలను సేకరించి పిల్లలను విక్రయిస్తున్న ఓ చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాను సూర్యాపేట పోలీసులు గుట్టు రట్టుగా చేశారు. గతంలోనే సూర్యాపేట జిల్లాలో ఈ దందా కొనసాగుతుందని "దిశ దినపత్రిక" పలు వార్తలను ప్రచురింతం చేసింది. జిల్లాలో కి లేడి గ్యాంగ్ జిల్లాలో గుట్టుగా పసిపిల్లల విక్రయ దందా అని దిశ పత్రిక వార్తలను ప్రచురితం చేసి ముందే హెచ్చరించింది. ఎట్టకేలకు అప్రమత్తమైన జిల్లా పోలీసులు జిల్లా కేంద్రంలో అంతరాష్ట్ర చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలోని 20 మందిని అరెస్ట్ చేశారు.ఇందులో ఎనిమిది మంది మహిళలు, 12 మంది పురుషులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే పోలీసులు 18 మంది పిల్లలనీ, పిల్లల తల్లిదండ్రుల నీ అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. వారి లో 15 నెలల మగ శిశువును గుర్తించినట్టు తెలుస్తుంది. ఈ పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగించారు. ముక్కు పచ్చలారని 2లో..



## కోట్ల రూపాయల అప్పులే కారణం

తొలిఅడుగు, డెస్క్ : ఆర్థిక ఇబ్బందులు, పేరుకుపోయిన అప్పుల కారణంగా ఓ కుటుంబంలోని ఏడుగురు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడిన అత్యంత విషాదకరమైన సంఘటన హర్యానాలోని పంచకులలో చోటుచేసుకుంది. ఈ ఘటన సోమవారం రాత్రి సెక్టార్ 27లో వెలుగుచూసింది. 2లో..

## రాజ్యసభకు కమల్ హాసన్



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారైంది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ సీటు 2లో..

## బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు ప్రెస్ మీట్లు పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా 2లో..

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



తొలిఅడుగు, హైదరాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 2లో..

## మళ్లీ ఏం జరగబోతోంది.?



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారతదేశం-పాక్ ఉద్రిక్తతల మధ్య, ముందు జాగ్రత్త చర్యగా పాకిస్తాన్ సరిహద్దులోని రాష్ట్రాల్లో మరోసారి మాక్ డ్రిల్స్‌కు సిద్ధమవుతున్నారు అధికారులు. గురువారం(మే 29) సాయంత్రం మాక్ డ్రిల్ జరగనుంది. గుజరాత్, 2లో..

## 500 మంది అనాథలను దత్తత తీసుకున్న మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్



తొలిఅడుగు, హైదరాబాద్ : అందాల పోటీల్లో మిస్ వరల్డ్ స్థానం ప్రత్యేకమైనది. మిస్ యూనివర్స్, మిస్ వరల్డ్ రెండు వేర్వేరుగా పోటీలు జరుగుతూ ఉంటాయి. వీటి ఆర్గనైజర్స్ కూడా వేరే. అయితే మిస్ యూనివర్స్ కేవలం అందంగా ఉండటానికి ప్రాధాన్యతను ఇస్తే మిస్ వరల్డ్ మాత్రం అందంతో పాటు మన ఆలోచనలు కూడా అందంగా 2లో..

## రెండు రాష్ట్రాలూ నాకు సమానమే

### సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే తెలంగాణకూ లాభమే



తొలిఅడుగు, కడప : ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు రెండూ తనకు సమానమేనని.. రెండూ అభివృద్ధి చెందాలన్నదే తన ఆశ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులు కడితే తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదని ఆయన గుర్తుచేశారు. "పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ద్వారా ఏపీలోని అన్ని ప్రాంతాలకూ నీరిచ్చేలా కార్యాచరణ రూపొందించాం. పోలవరం నుంచి కృష్ణానదికి.. అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు.. అక్కడి నుంచి బనకచర్లకు నీటిని తరలిస్తాం. ఈ అనుసంధానం పూర్తయితే ఏపీ ముఖచిత్రమే మారిపోతుంది. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని వాడుకుంటే తెలంగాణకూ లాభమే. బీఆర్ఎస్ దీనిపై లేనిపోని విమర్శలు చేస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది.. సైబరాబాద్‌ను సృష్టించింది తెలుగుదేశమేనని... 2లో..

## మణిపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు



తొలిఅడుగు, ఇంఫాల్: మణిపూర్ లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు మొదలైంది. ఎన్.బీరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి గత ఫిబ్రవరి 13న రాజీనామా చేయడంతో అక్కడ రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది. అప్పట్నించి శాసనసభ సుప్తచేత 2లో..

## కోట్ల రూపాయల అప్పులే కారణం

మొదటిపేజీ తరువాయి జీవితంలో ఎదురైన వరుస ఆర్థిక వైఫల్యాలు, కోట్ల రూపాయల అప్పుల కారణంగా తన కుటుంబంలోని ఆరుగురితో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుల్లో ప్రవీణ్ మిట్టల్ తల్లిదండ్రులు, భార్య, ముగ్గురు పిల్లలు (ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు) ఉన్నారు వివరాల్లోకి వెళితే, హర్యానాలోని హిసార్ జిల్లా బర్వాలా ప్రాంతానికి చెందిన ప్రవీణ్ మిట్టల్ కుటుంబం 2000వ దశకం మధ్యలో పంచకులకు వలస వచ్చింది. ఇక్కడే ఆయన రీనాను వివాహం చేసుకున్నారు. ప్రవీణ్ బంధువులైన అంకిత్ మిట్టల్, సందీప్ అగర్వాల్ తెలిపిన వివరాల ప్రకారం, 2008లో ప్రారంభించిన స్క్రాప్ మెటీరియల్ ప్రాసెసింగ్ యూనిట్‌లో భారీ నష్టాలు రావడంతో ప్రవీణ్ ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. ఎంత ప్రయత్నించినా వ్యాపారాన్ని లాభాల బాట పట్టించలేకపోయారు. చివరికి, సుమారు 12 నుంచి 15 కోట్ల రూపాయల బ్యాంకు రుణాన్ని తిరిగి చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు ఫ్యాక్టరీతో పాటు ఇతర ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన తర్వాత ప్రవీణ్ తన కుటుంబ సభ్యులతో సంబంధాలు తగ్గించుకుని, ఏడెనిమిదేళ్ల పాటు ఎవరికీ అందుబాటులో లేకుండా పోయారు. 2014లో ఆయన డెహ్రాడూన్‌కు మకాం మార్చినట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది.

ఆ తర్వాత కూడా ప్రవీణ్ ఆర్థికంగా నిలదొక్కుకోలేకపోయారు. డెహ్రాడూన్‌లో ప్రారంభించిన టూర్ అండ్ ట్రావెల్ వ్యాపారం కూడా విఫలమైంది. దీంతో ఆయన తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. ఇటీవలే పంచకులకు తిరిగి వచ్చి, మామగారైన రాకేష్ గుప్తాతో కలిసి ఉన్నారు. అయితే, అక్కడ కూడా సఖ్యత కుదరకపోవడంతో సాకేత్రిలోని ఓ అద్దె ఇంటికి మారారు. ఆ తర్వాత ఆయన డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం.

## శిశు విక్రయాల ముఠా గుట్టురట్టు



మొదటిపేజీ తరువాయి అంగట్లో సరుకులాగా అమ్ముతున్న 20 మందిని పోలీసులు పట్టుకున్నారు.ఈ ముఠా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒరిస్సా, ఛత్తీస్ ఘడ్,గుజరాత్ రాష్ట్రాల్లో పిల్లలను కనీ పోషించలేని తల్లిదండ్రుల నుండి పిల్లలను శిశువులను విక్రయిస్తున్నట్లు గుర్తించారు.ఆయా రాష్ట్రాల నుంచి శిశువులను రూ. 2- 3 లక్షల కి తీసుకవస్తూ జిల్లాలో ఒక్కో శిశువును రూ.7 లక్షల నుంచి 9 లక్షల అమ్ముతు న్నట్లు సమాచారం.నిందితుల్లో సూర్యాపేటకు చెందిన కోడిగుడ్ల వ్యాపారం చేస్తున్న దంపతులు, ఒక నర్సు, ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నిందితులపై గతంలో శిశు విక్రయాల కేసులు ఏమైనా ఉన్నాయా లేదా అనే విషయాలపై జిల్లా పోలీసులు ఆరా తీస్తున్నారు.


## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



మొదటిపేజీ తరువాయి నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89% పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

## రాజ్యసభకు కమల్ హాసన్

మొదటిపేజీ తరువాయి కేటాయించారు. ఇందులో భాగంగా కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు ఉన్నాయి. తమిళనాడులో ఈ స్థాయిలో డీఎంకేకు 134 మంది శాసనసభ్యులు ఉన్న నేపథ్యంలో ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, మిగిలిన రెండు అన్నాడీఎంకేకు దక్కే అవకాశాలు ఏన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం డీఎంకే తన నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. వారిలో కమల్ కూడా ఉన్నారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులు.. ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు విల్సన్, ప్రఖ్యాత రచయిత సల్మా, ఎస్.ఆర్. శివలింగం. దీంతో కమల్ హాసన్ రాజ్యసభలో అడుగుపెట్టడం ఖాయమేనని చెప్పవచ్చు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కమల్ హాసన్ తన పార్టీ ఎంఎన్ఎం ద్వారా ఇండియా కూటమికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డీఎంకే - ఎంఎన్ఎం మధ్య ఒక అంగీకారం జరిగినట్లు తమిళ మీడియా కథనాలు వెల్లడించాయి. కమల్ హాసన్‌కు 'లోక్‌సభకు పోటీ చేయాలా? లేక రాజ్యసభకు వెళ్లాలా?' అనే ఎంపికను డీఎంకే ఇచ్చినట్లు సమాచారం. చివరికి కమల్ రాజ్యసభ వైపు మొగ్గు చూపినట్లు ఆ కథనాల ప్రకారం తెలుస్తోంది.



## బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్

మొదటిపేజీ తరువాయి ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హుందాగా ప్రవర్తించాలని సూచించారు. బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు ప్రెస్‌మీట్‌లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.



## మళ్లీ ఏం జరగబోతోంది.?

మొదటిపేజీ తరువాయి పంజాబ్, రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్‌లలో మాక్ డ్రిల్‌ల ద్వారా, యుద్ధ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో స్థానిక పౌరులకు అవగాహన కల్పిస్తారు. అలాగే, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మాక్ డ్రిల్, బ్లాక్ అవుట్, మాల్ తరలింపు వంటి సన్నాహాలను ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు. మాక్ డ్రిల్ అనేది రియల్-టైమ్ అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి పౌరులను సిద్ధం చేయడం. మాక్ డ్రిల్స్ ద్వారా వ్యక్తులు, సంస్థలను అప్రమత్తం చేయనున్నారు. యుద్ధం వంటి పరిస్థితులలో ప్రజలు తమను తాము రక్షించుకోవడానికి, వీలైనంత వరకు తమ భద్రతను జాగ్రత్తగా చూసుకోవడానికి వారి బలహీనతలను మెరుగుపరచుకోవడానికి అనేక ప్రక్రియలను సన్నద్ధం చేస్తారు. యుద్ధ సమయాల్లో శత్రు బాంబర్లు లేదా నిఘా నుండి కీలకమైన మౌలిక సదుపాయాలు, పౌర ప్రాంతాలను దాచడానికి బ్లాక్‌అవుట్‌లు అమలు చేయడం జరుగుతుంది.. అయా నగరాల్లో ఆకాశం చీకటిగా కనిపించేలా అన్ని వీధి దీపాలు, గృహ లైట్లు, వాహనాల హెడ్‌లైట్లు, పబ్లిక్ లైట్లు ఆపివేయడం జరుగుతుంది. కిటికీలకు కాంతి బయటకు రాకుండా నల్ల కాగితం, కర్టెన్లు లేదా షీల్డ్‌లను ఉపయోగిస్తారు. మాక్ డ్రిల్స్ సమయంలో దీనిని సాధన చేస్తారు.

## మణిపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

మొదటిపేజీ తరువాయి ఎమ్మెల్యేలు బుధవారంనాడు రాజ్‌భవన్ చేరుకుని గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిసారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు తమ సన్నద్ధత తెలియజేశారు. దీనిపై ఇండిపెండెంట్ ఎమ్మెల్యే సపమ్ నిషికాంత సింగ్ మీడియాతో మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడాలని మెజారిటీ ప్రజలు కోరుతున్నారని, ఆ కారణంగానే తాము గవర్నర్‌ను కలిసామని చెప్పారు. గవర్నర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. త్వరలోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని తాము ఆశిస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన పేపరును గవర్నర్‌కు అందజేశామని, మణిపూర్‌లోని ఎన్డీయే ఎమ్మెల్యేలంతా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని వివరించారు. ప్రజా మద్దతును కూడా తాము కోరుతున్నామన్నారు. 22 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారని, 10 మంది ఎమ్మెల్యేలు గవర్నర్‌ను కలిసారని తెలిపారు.

## రెండు రాష్ట్రాలూ నాకు సమానమే

మొదటిపేజీ తరువాయి హైదరాబాద్‌ను తీర్చిదిద్దింది కూడా టీడీపీయేనని చంద్రబాబు గుర్తుచేశారు. కడప మహానాడులో రెండో రోజు బుధవారం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఆయన ముగింపు ప్రసంగం చేశారు. ప్రపంచంలో తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెట్టే శక్తిసామర్థ్యాలు ఒక్క టీడీపీకే ఉన్నాయన్నారు. ఏపీలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదన్నారు. గంజాయి, డ్రగ్స్ రాజ్యమేలాయని.. ఏజెన్సీలో గంజాయి సాగు గ్రామస్థాయి పరిశ్రమగా మారిందని చెప్పారు. నేరాలను వ్యవస్థీకృతంగా మార్చేశారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలోని అధినేతే సొంత బాబాయిని చంపి ఆ నిందను తనపై వేశారని అన్నారు. రాయలసీమ సుభిక్షానికి ప్రాజెక్టులు చేపట్టామన్న బాబు.. సీమను కరువుసీమ, ఎడారి సీమ కానివ్వబోనని హామీ ఇచ్చారు. 2027 డిసెంబరుకు పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.ద

- అదే సంకల్పం..

తెలుగుదేశం పార్టీకి తాను ధర్మకర్తను మాత్రమేనని.. ఎన్టీఆర్ ఇచ్చిన వారసత్వాన్ని కాపాడుకుంటూ.. మళ్లీ భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి తెలుగుజాతిని ప్రపంచంలోనే నంబర్ వన్ చేయాలన్నదే సంకల్పమని, దీని కోసం రాబోయే 40 ఏళ్లకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నామని తెలిపారు. 43 ఏళ్లుగా టీడీపీ జెండా రెపరెపలాడుతోందంటే దానికి కారణం కార్యకర్తల త్యాగాలేనని.. వారి సంక్షేమం కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. "రాజకీయ, పాలనా అంశాల్లో రాష్ట్రం ఫస్ట్. పార్టీ విషయంలో కార్యకర్తే ఫస్ట్. కార్యకర్తే అధినేత. ప్రాంతీయ పార్టీగా పుట్టిన టీడీపీలో సభ్యత్వాల సంఖ్య నేడు కోటికి చేరింది. ఇదీ మన బలం" అని సగర్వంగా ప్రకటించారు. కరడుగట్టిన నేరస్థులతో రాజకీయం చేస్తున్నామని.. కాబట్టి అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలను హెచ్చరించారు. కాగా.. టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవిలో రెండేళ్లు కొనసాగుతారు. మరోవైపు.. చంద్రబాబు కుమారుడు లోకేశ్‌కు కీలక బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్లు ఊపందుకున్నాయి. బుధవారం మహానాడు వేదిక నుంచే పలువురు సీనియర్ నేతలు ఆయనకు కార్యనిర్వాహక అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని కోరారు. ఇక.. మహానాడులో రెండోరోజు ప్రవేశపెట్టిన అత్యంత కీలకమైన రాజకీయ తీర్మానాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రతిపాదించారు. జననేత చంద్రబాబును అరెస్ట్ చేయడం ద్వారా వైసీపీ సర్కారు చేయకూడని తప్పు చేసిందని, దాని ఫలితాన్ని కూడా ఆ పార్టీ అనుభవించిందని పేర్కొన్నారు. 43 ఏళ్ల పార్టీ.. చంద్రబాబు, లోకేశ్ నాయకత్వంలో మరో 40 ఏళ్ల ప్రయాణానికి సిద్ధమవుతోందన్నారు. లోకేశ్ ప్రజలు మెచ్చిన నాయకుడే కాదు.. ప్రధాని మోదీ మెచ్చిన నాయకుడని చెప్పారు. ఆయన రూపొందించిన ఆరు శాసనాలే ఆరు ఆయుధాలుగా పార్టీ భవిష్యత్ కోసం పనిచేద్దామని పిలుపిచ్చారు. ఇక.. 'మా తెలంగాణలో ముక్కోడు, మీ ఏపీలో మీకు తిక్కోడు పోయారు" అంటూ తెలంగాణ టీడీపీ నేత నన్నూరి నర్సిరెడ్డి ఎప్పట్లాగానే మహానాడులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. "పార్లమెంటులో ప్రధాన భూమిక పోషించే స్థాయి, సత్తా టీడీపీకి ఉందని నిరూపించిన ఘనత అన్న ఎన్టీఆర్‌ది. అన్న ఎన్టీఆర్ పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం తెస్తే, 20 ఏళ్ల తర్వాత భారత ప్రభుత్వం దానిని ఆహార భద్రత చట్టంగా చేసింది. టీడీపీ నేడు చేసే ఆలోచన, దేశానికి 20 ఏళ్ల తర్వాత మార్గదర్శకంగా నిలుస్తుంది" అని ఆయన కొనియాడారు. కాగా.. మహానాడులో రెండో రోజు బుధవారం దాదాపు లక్ష మందికి భోజన వసతి కల్పించారు. రాయలసీమ రుచులతో పాటు, ఎన్టీఆర్‌కు ఇష్టమైన నేతి మిఠాయిలు, చక్కెర పొంగలి, వెజ్ పలావ్, చికెన్, మటన్ ఐటమ్స్‌తో భోజనాలు ఏర్పాటు చేశారు.



## 500 మంది అనాథలను దత్తత తీసుకున్న మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్

మొదటిపేజీ తరువాయి ఉండాలనేది కాన్సెప్ట్ గా నడుస్తోంది. మిస్ వరల్డ్ సీఈవో జూలియా మార్లే మిస్ వరల్డ్ పోటీలను బ్యూటీ విత్ పర్పస్ అనే కాన్సెప్ట్ తో నిర్వహిస్తున్నారు.

ప్రపంచ సుందరిని ఎంపిక చేసేటప్పుడు అందమైన రూపంతో పాటు వారు చేసే సామాజిక కార్యక్రమాలు సమాజం పై వారికి ఉన్న బాధ్యత సమాజం కోసం వాళ్ళు చేస్తున్న పనుల ఆధారంగా విజేతలను సెలెక్ట్ చేస్తారు. అంతేకాదు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ కూడా చారిటీ వర్క్స్ భారీగానే చేస్తుంది. అయితే మిస్ వరల్డ్ సీఈవో జూలియా తెలంగాణపై పెద్ద మనసు చూపించారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 500 మంది పిల్లలను జూలియా మోర్లే దత్తత తీసుకునే కార్యక్రమం చేపట్టింది. తాను చేస్తున్న మంచి పనిలో అందరికీ భాగస్వామ్యం కల్పించాలని దాతలను కూడా ఇందులో ఇన్వాల్వ్ చేయటం జరిగింది. ఫార్చ్యూన్ హాస్పిటల్ నుంచి డాక్టర్ రామకృష్ణ మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ తో కోలెబరేషన్ అయ్యారు. అందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 500 మంది అనాథ పిల్లలను ఏడాది పాటు దత్తత తీసుకొని వారికి కావలసిన అన్ని ఖర్చులను డాక్టర్ రామకృష్ణ భరించనున్నారు. అయితే మిస్ వరల్డ్ సీఈవో జూలియా ఫార్చ్యూన్ హాస్పిటల్ ని సంప్రదించి తాము చేస్తున్న చారిటీ కార్యక్రమంలో భాగంగా కావాల్సిందిగా కోరిన వెంటనే గొప్ప కార్యక్రమానికి అంగీకారం తెలిపారు దాతలు. అనాథ పిల్లలకు 50 ఐటమ్స్ తో ఉన్న ఒక కిట్ ను డొనేట్ చేశారు.

3
గురువారం
29 - 05 - 2025
హైదరాబాద్
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# రైతులకు అందుబాటులో జీలుగా విత్తనాలు...

**- సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**



తొలిఅడుగు,హుజురాబాద్,మే 28 : ఇల్లందకుంట మండల కేంద్రం లో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థాన చైర్మెన్ రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీసన్ లో రైతులకు జీలుగా విత్తనాలను సబ్సిడీ పై పంపిణీ చేస్తుందన్నారు. ఇల్లంతకుంట ,సిరిసేడు, మల్యాల గ్రామాలలో 100 క్వింటాల జీలుగు బస్తాలు ఉన్నాయన్నారు. అవసరం ఉన్నటువంటి రైతులు వినియోగించుకోవాలన్నారు .మన ఇల్లంతకుంట మండలంలో అత్యధికంగా వరి సాగు చేస్తున్నారని అన్నారు. ఎరువుగా వాడే జీలుగ, విత్తనాలు సబ్సిడీపై కొనుగోలు చేసి ప్రతి యేటా మే నెల రైతులకు సరైన సమయం అని ఈ సంవత్సరం రుతుపవనాలు ముందుగా వస్తున్నాయని వాతావరణ శాఖ పలుమార్లు సూచించిందన్నారు . జీలుగా విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారన్నారు. రైతులకు ఎలాంటి అవసరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ ఏవో,ఏఈఓ కలవాలని జీలుగ విత్తనాలు పొలంలో చల్లడం ద్వారా ఎరువుగా మారి అధిక పంట దిగుబడి వస్తుంది అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు ఇష్టానుసారంగా కాంగ్రెస్ నాయకులు


తొలిఅడుగు, హుజురాబాద్, మే 28 : కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరుగుతున్నాయని రోడ్డెక్కిన గ్రామస్తులు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఇష్టానుసారంగా తమ బంధువులకు వారికి అనుగుణంగా ఉన్నవారికి ఇంద్రమ్మ ఇళ్లను కేటాయించడం జరిగింది అని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదు అని గ్రామస్తులు గ్రామ కార్యదర్శిని నిలదీయగా, గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ ఇచ్చిన వారిని ఎంపిక చేయడం జరిగింది. మా చేతిలో ఏమీ లేదు అని తెలిపారు. గ్రామ కార్యదర్శి మాటలు విన్న గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించారు కార్యక్రమాల్లో దూడపాక సుశీల తాళ్లపల్లి నాగరాజు ఎండి షాన్ పాషా రేళ్ళ తిరుపతి అంబాల సమ్మక్క దేవునూరి విజయ అంబాల భారత సంద గళ్ళ మమత అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# దళితుడైన బత్తుల మహేందర్ ను చితకబాదిన ఎస్సై భార్గవ్ పై రాష్ట్ర, జాతీయ ఎస్సీ కమిషన్ కు సాక్ష్యాలతో ఫిర్యాదు

- వెంటనే స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్
- తెలంగాణ అడిషనల్ డీజీపీ లా ఆర్డర్ గారికి, కరీంనగర్ సీపీకి నోటీస్
- ఎస్సై భార్గవ్ పై కేసు నమోదు చేస్తూ బాధితుడు మహేందర్ కు న్యాయం చేయాలి
- హుజురాబాద్ రూరల్ సీఐ ఇంటెలిజెన్స్ పోలీస్ లు ఎస్సై భార్గవ్ ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు
- తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి

తొలిఅడుగు, హుజురాబాద్, మే 28 : హుజురాబాద్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంఛార్జి మాట్లాడుతూ ... ఒక దళితుడైన పీజీ చదివిన విద్యావంతుడు బత్తుల మహేందర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ మాట్లాడుతుంటే ఫోన్ ఎత్తవని ఒక అహంకార ధోరణితో మహేందర్ ను చితక బాధి రెండు చెవుల కర్ణభేరీలు పగిలిపోయేలా కొట్టాడం జరిగిందన్నారు. గత 15 రోజుల నుండి కొంతమంది పోలీస్ అధికారులు ఎస్ఐ భార్గవ్ ను కాపాడే ప్రయత్నం చేస్తూ సిపికి తప్పుడు సమాచారం తప్పుడు నివేదికలు ఇచ్చారని ఇప్పటికే రాష్ట్ర మన హక్కుల కమిషన్, రాష్ట్ర జాతీయ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దళితుడైన మహేందర్ దెబ్బలు చూసి జాతీయ ఎస్సీ కమిషన్ వెంటనే స్పందించి తెలంగాణ అడిషనల్ డిజిపి లా, ఆర్డర్ , కరీంనగర్ సీపీకి వెంటనే నోటీస్ ఇవ్వడం జరిగిందని ఎస్సై భార్గవ్ పై ఏం చర్యలు తీసుకున్నారు నివేదిక ఇవ్వాలని కోరడం జరిగింది. దళితుడైన బత్తుల మహేందర్ పై దాడిని మా దళిత సమాజం పై దాడిగా భావిస్తున్నామని స్వాతంత్రం వచ్చి ఏండ్లు గడిచిన కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి ప్రజలను రక్షించవలసిన పోలీసులే అహంకార ధోరణితో దాడి చేస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నాము సైదాపూర్ ఎస్సై భార్గవ్ చేసిన పని పోలీస్ డిపార్ట్మెంట్ కే మచ్చ తెస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఇలాంటి వ్యక్తులపై చర్య తీసుకోకుంటే ప్రజలకు పోలీసులపై నమ్మకం పోతుందని ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉండాలంటే నిజ నిజాలు తెలవాలని ఎస్సై భార్గవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము ఈ విలేకరుల సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ న్యాయవాది, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చెల్పూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



Government of India
National Commission for Scheduled Castes
(A Constitutional body set up under Article 338 of the Constitution of India)
(Jurisdiction: Telangana,Andhra Pradesh, Madhya Pradesh & Chhattisgarh)

906,C.G.O.TOWERS,KAVADIGUDA,HYDERABAD-500080
Tele:(040)27534907,29561965 (Fax):040-29561965
Toll Free No. 1800-1800-345
Email:ncsc.ap@nic.in

File No. APCR/IP/TG/2025/287295 Date : 26/05/2025

Notice

To

The Additional DGP
Law & Order, Telangana Police
adg_lno@tspolice.gov.in

The Commissioner of Police
Karimnagar, Telangana
dcp_cz@hyd.tspolice.gov.in

Sub: Attempt to murder

Sir/Madam,

Whereas a Complaint/information has been received by the National Commission for Scheduled Castes from Shri/Smt Battula Mahender dated: 26/05/2025 as enclosed and the Commission has decided to investigate/inquire into the matter in pursuance of the powers conferred upon it under Article 338 of the Constitution of India.

You are hereby requested to submit action taken report to the undersigned within 20 Days of receipt of this notice either by NCSC Portal/Post/Email (Email : ncsc.ap@nic.in ) or in person in the following format.

| S.No. | Date of Incident/ Thana and Brief details & nature of crime | Name & Address of Victim | Name of all Accused | Details of Action | | | Details of Compensation Amount given to Victim & date as per PoA Act and Rules by District Magistrate/Collector |
|---|---|---|---|---|---|---|---|
| | | | | FIR no & Date and Sections | No. of accused arrested & date | No. & date of Charge sheet Section of final report | |
| | | | | | | | |

Full detailed report to be given in an annexure.

Please take notice that in case the Commission does not receive reply from you within the stipulated time, the Commission may exercise the powers of Civil Courts conferred on it under Article 338 of the Constitution of India and issue summons for your appearance in person or by a representative before the Commission.

Encls: As above.

Yours faithfully

Copy for information :

Dr.G.Sunil Kumar Babu
DIRECTOR



# కల్తీ ఆహార కేంద్రాన్ని సీజ్ చేసిన మున్సిపాలిటీ అధికారులు

**- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..**




తొలిఅడుగు, హుజురాబాద్, మే 28 : జమ్మికుంట లోని కొత్తపెల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం కల్తీ ఆహార పదార్థాలు నాశిరకం తినుబండారాలు తయారు చేస్తున్నారని, కరీంనగర్ జిల్లా ఫుడ్ అధికారి, కొత్తపెల్లి లో ఆహార కేంద్రాన్ని అకస్మిత తనిఖీ చేయడం జరిగింది. తదనంతరం జిల్లా ఫుడ్ అధికారి సీజ్ చేసిన కొన్ని నాశిరకపు (శాంపిల్ )ఆహార పదార్థాలను పోరెన్స్ ల్యాబ్ కు పంపించడం జరిగింది. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, కల్తీ ఆహార కేంద్రాన్ని వెంటనే సీజ్ చేయాలి అని మున్సిపాలిటీ కమిషనర్ కు తెలియజేయగా, జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మున్సిపాలిటీ మరియు మున్సిపాలిటీ సిబ్బంది , కల్తీ ఆహార కేంద్రంలో ఉన్నటువంటి నాసిరకపు తినుబండారాలను, వారి పరిదిలోకి తీసుకోవడం జరిగింది, ఆహార పదార్థ విషయంలో కల్తీ జరిగిన, నాసిరకపు తినుబండారాలను తయారుచేసిన, తగిన చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సింగరేణి కార్మిక పక్షపాతి గొప్ప మానవతావాది






- ప్రముఖ పాత్రికేయులు ఎండి మునీర్ మృతి తీరనిలోటు
- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మునీర్ సంతాప సభ

తొలిఅడుగు, మణుగూరు, మే 28 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కార్మిక పక్షపాతి గొప్ప మానవతావాది ప్రముఖ పాత్రికేయులు ఎండి మృతి కార్మిక వర్గానికి తీరని లోటని ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షుడు అంగోత్ మంగీలాల్ అన్నారు. ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కే సి ఎస్ పి రైల్వే అడ్డాలో నిర్వహించిన మునీర్ సంతాపం సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మునీర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందిన ఎండి మునీర్ సింగరేణి మాజీ కార్మికుడని తెలంగాణ ఉద్యమంలో కోల్ బెల్ట్ ప్రాంతంలో జరిగిన అనేక ఉద్యమాలలో ఆయన కీలక పాత్రపోషించారని మునీర్ వృత్తి జర్నలిజం అయినప్పటికీ. దానికే పరిమితం కాకుండా సింగరేణి కోల్ బెల్ట్ లొ ప్రజా ఉద్యమకారులతో నిత్య సంబంధాలు కలిగి వారికి ప్రత్యక్ష మద్దతు నైతిక మద్దతు అందించిన వాడు ఆయన జీవితమంతా గని కార్మికుల ఉద్యమాలు వారితో మమేకమై పనిచేశారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కష్టాలపై కూడా అనేక కథనాలు రాశారని అనేక సందర్భాలలో కాంటాక్ట్ కార్మికుల ఉద్యమాలకు వెన్ను దన్నుగా నిలిచారని ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిది అన్నారు.తన పుట్టుకకు ఒక పరమార్ధాన్ని కల్పించిన మునీర్ అందరి వాడని,గని కార్మికుల పుస్తకంలో ఆయన చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుందని,ఆయన మునీర్ సేవలను కొనియాడారు అక్షర సూర్యునికి ఇవే మా నివాళులన్నారు.ఈ కార్యక్రమంలో కే.గురుమూర్తి,వి. శంకర్, కే.నాగేశ్వరరావు,యు.శివరామకృష్ణ, ఐ.గోపి,ఎస్కే.రాజబాలి, కే.శ్రీను, ఎం. గురు ప్రసాద్, కే.నాగరాజు, ఎల్లారావు, వినోద్, నాగేందర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# రాశి ఫలితాలు



**మేషం :** స్థిరస్తి వివాదాలకు సంబంధించి ఆత్మీయుల నుంచి ముఖ్య సమాచారం అందుతుంది. సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటాబయట పరిస్థితులు అనుకూలిస్తాయి. వృత్తి వ్యాపారాల్లో పురోగతి సాధిస్తారు. ఉద్యోగాలలో బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తారు.

**వృషభం :** వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. ముఖ్యమైన వ్యవహారాలు శ్రమ అనంతరం పూర్తవుతాయి. ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. వ్యాపారాలలో సొంత నిర్ణయాలు అంతగా కలిసి రావు. నిరుద్యోగ యత్నాలు మందగిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో శ్రమ అధికమవుతుంది.

**మిధునం :** దూర ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది. వ్యాపార వ్యవహారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. చేపట్టిన వ్యవహారాలు నత్తనడకన సాగుతాయి. మిత్రులతో మాటపట్టింపులు కలుగుతాయి. ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త వహించాలి. ఉద్యోగమున పని ఒత్తిడి అధికమవుతుంది.

**కర్కాటకం :** ఇంటా బయట పరిస్థితులు అనుకూలిస్తాయి. చేపట్టిన పనులలో అప్రయత్న కార్యసిద్ధి కలుగుతుంది. సమాజంలో ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. నిరుద్యోగుల కలలు సహకారం అవుతాయి. వ్యాపారాలలో తగినంత లాభాలు అందుకుంటారు. ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది.

**సింహం :** ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. స్థిరాస్తి ఒప్పందాలు వాయిదా పడతాయి. నూతన కార్యక్రమాలు ప్రారంభించిన అప్రయత్నంగా పూర్తి చేస్తారు. దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. గృహ వాతావరణం చికాకుగా ఉంటుంది. వ్యాపారాలు కొంత మెరుగైన పరిస్థితులు ఉంటాయి. ఉద్యోగాలలో అధికారుల ఆదరణ పెరుగుతుంది.

**కన్య :** మిత్రుల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో ఆలోచనలు స్థిరంగా ఉండవు. చేపట్టిన పనులు ముందుకు సాగక నిరాశ పెరుగుతుంది. దూరప్రయాణ సూచనలున్నవి నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు. వ్యాపారపరంగా తొందరపాటు నిర్ణయాలు చేయడం మంచిది కాదు. ఆర్థికంగా స్వల్ప ఇబ్బందులు ఉంటాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది. బంధుమిత్రుల వలన ఊహించని సమస్యలు కలుగుతాయి. దూర ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది. పాత రుణాలు తీర్చడానికి నూతన రుణాలు చేస్తారు. అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. వ్యాపారాలు మందకోడిగా సాగుతాయి. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి.

**వృశ్చికం :** కుటుంబ సభ్యులతో పుణ్యక్షేత్రాలు దర్శించుకుంటారు. వృత్తి వ్యాపారాలు మరింత అనుకూలంగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలలో మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. నూతన వస్తు వాహనాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగమున బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తారు.

**ధనస్సు :** ఆర్థిక పరిస్థితి కొంత నిరాశ కలిగిస్తుంది. ముఖ్యమైన పనులు వాయిదా వెయ్యటం మంచిది. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు కలుగుతాయి. వృత్తి వ్యాపారాలలో శ్రమాధిక్యత పెరుగుతుంది. నిరుద్యోగ ప్రయత్నాలు మందగిస్తాయి. ఉద్యోగము అధికారులతో ఓర్పుగా వ్యవహరించడం మంచిది.

**మకరం :** ఇంటాబయట బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మొండి బకాయిలు వసూలవుతాయి. దైవ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపార విస్తరణకు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. ఆర్థిక అనుకూలత కలుగుతుంది.

**కుంభం :** కొన్ని పనులు శ్రమతో కానీ పూర్తి కావు. ఇతరులతో మాట పట్టింపులు తప్పవు. చేపట్టిన వ్యవహారాలు ముందుకు సాగక నిరాశ పెరుగుతుంది. ఉదర సంబంధిత అనారోగ్య సమస్యలు ఇబ్బంది కలిగిస్తాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. వ్యాపార ఉద్యోగాలు కొంత సామాన్యంగా సాగుతాయి.

**మీనం :** నూతన వాహనం కొనుగోలు చేస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. దూరపు బంధువుల నుంచి శుభవార్తలు అందుతాయి. దైవ కార్యక్రమాలలో నిర్వహిస్తారు. బంధుమిత్రులతో విందువినోదాలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారాలలో అవాంతరాలు తొలగుతాయి. ఉద్యోగ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది.

## ఇది యుద్ధం కాదు ఆపరేషన్దిబీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్

- షాద్ నగర్ లో తిరంగా ర్యాలీ ఘనంగా విజయవంతం
- కబర్ధర్ పాకిస్తాన్ గుండల్లారా అని నినాదాలతో హెూరెత్తిన ర్యాలీ..
- పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున విచ్చేసిన దేశభక్తులు




**తొలి అడుగు, షాద్ నగర్, మే 28 :** షాద్ నగర్ నియోజక వర్గంలో పార్టీలకు అతీతంగా భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు షాద్ నగర్ నియోజక వర్గంలో ఉన్నటువంటి కులసంఘాలు బీసీ సేన టీచర్స్ అసోసియేషన్ లాయర్స్ అసోసియేషన్ మానవహక్కుల సంఘం బిజెపి,కాంగ్రెస్ ,తెరాస %ఎన్జూ%,బజరంగ్ దళ్ తదితర సంఘాలు హాజరై పెద్దయెత్తున షాద్ నగర్ చౌరస్తా నుండి ఛత్రపతి విగ్రహ దగ్గర నుండి తిరిగి కాలేజ్ రోడ్ నుండి మళ్లీ చౌరస్తా వద్దకు పెద్ద ఎత్తున పాకిస్తాన్ గుండాళ్లరా కబర్దార్ అంటూ నినాదాలు చేస్తూ రావటం జరిగింది చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్టేజి మీద బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి షాద్ నగర్ ఇంచార్జ్ అందె బాబయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి %ఎన్జూ% బండారి రమేష్ డాక్టర్ యూనియన్ నాగవర్ధన్ రిటైడ్ ఆర్మీ శ్రీనివాస్ రెడ్డి హరి భూషణ్ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ అసెంబ్లీ అధ్యక్షులు శేఖరప్ప వరలక్ష్మి జయ స్వాతంత్ర్య సమర యోధులు నాగిళ్ల గోపాల్ ఆర్య వైశ్య సంఘం మలిపెద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది భారత సైనికులు చేసింది యుద్ధం కాదు ఆపరేషన్ అన్న విషయం గుర్తుపెట్టుకోవాలి ఆపరేషన్ అంటే దెబ్బ తగిలిన చోటనే ట్రీట్మెంట్ ఇవ్వటం అందుకే ఆపరేషన్ సింధూర్ తో మన భారతీయులను చంపిన పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపి భారతసైనికులు విజయం సాధించారని వారు అన్నారు ఆపరేషన్ సింధూర్ ని భారత్ ప్రధాని నరేంద్ర మోదీ మహిళల చేతిలో పెట్టి పాకిస్తానీ ఉగ్రవాదులు ప్రాణాలను తియ్యటానికి మా దేశ ఆడవాళ్ళ శక్తి చాలు అని నిరూపించాడు అదే కాకుండా హిందూ ముస్లిం బేధాలు లేవు మాకు అని నిరూపించాడు ఈ కార్యక్రమంలో వెంకటేష్ గుప్తా,మురళి చెట్ల వెంకటేష్ వంశీ కృష్ణ,ప్యాట అశోక్ కూర్మయ్య మనోహర్ ప్యాట శ్రీకాంత్ జలజ శంకర్ మమత తదితర దేశ భక్తులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాల పంపిణీ.



**తొలిఅడుగు, గజ్వేల్, మే 28 :** గజ్వేల్ మండల పరిధి లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మండల విద్యాధికారి వై. కృష్ణ గారి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ అన్ని కూడా ముందుగానే రావడం జరిగింది. ఉపాధ్యాయులు అందరూ కూడా తమ తమ పాఠశాలల్లో విద్యాసంవత్సరం ప్రారంభం రోజునే వాటిని విద్యార్థుల కు చేరే విధంగా ఏర్పాటు చేసుకోవాలి అని తెలిపారు. అదే విధంగా బడిబాట కార్యక్రమం విజయవంతం చేసి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సీఆర్పీలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు



**తొలిఅడుగు, మణుగూరు, మే 28 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. తొలి కాన్పులో కూడా మగ బిడ్డ.చాలకాలం గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లోనే పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ సతీమణి. పర్యవేక్షించిన డి సి హెచ్ ఎస్ డాక్టర్. రవిబాబు. ప్రభుత్వ వైద్యం పై నమ్మకం పెంచిన కలెక్టర్ చర్య కార్పొరేట్ ఇతర పెద్ద హాస్పిటల్స్ ను వదిలి కేవలం సి హెచ్ సి లో కాన్పు చేయించుకోవడంతో ప్రభుత్వ వైద్యంలో కింద స్థాయి వరకు ఎలా బలోపేతం అయ్యాయో ఈ సంఘటన రుజువు చేస్తుంది.

## పీజీ మెమో మిస్సింగ్

**తొలిఅడుగు, గజ్వేల్, మే 28 :** గజ్వేల్ నియోజకవర్గంలోని బేగంపేట గ్రామానికి చెందిన శృతి తండ్రి దామోదర్ లయోలా కళాశాలలో పీజీ చదువుతుంది. ఇదే క్రమంలో ఆటో స్టాండ్ నుండి బేగంపేట వెళ్తున్న క్రమంలో తన పీజీ మెమో పడిపోయింది. ఎవరికైనా పీజీ మెమో దొరికితే 8143692969 కు సంప్రదించాలని తగిన పారితోశకం ఇస్తారని తెలిపారు .

## మీ దగ్గర ఉన్న పాత పాఠ్య పుస్తకాలు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అందించేందుకు జనగామ అమ్మ ఫౌండేషన్ తో చేతులు కలపండి

**తొలిఅడుగు, జనగామ, మే 28 :** ఈరోజు జనగామ పట్టణంలో ఈరోజు జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతు నిరుపేద విద్యార్థులకు పుస్తకాలను అందించండి మీ దగ్గర ఉన్న పాతవి లేదా దాతలు కొత్తవి జనగామ అమ్మ ఫౌండేషన్ కు అందించండి మేము వాటిని మేము పేద విద్యార్థులు చదువుకోడానికి మేము అందిస్తాము చదువు అయిపోయిన పాఠ్య పుస్తకాలను వ్యాపారులకు విక్రయిస్తేవాళ్లు బజ్జీల కొట్టుకో లేకపోతే బటానిలు కట్టేవాళ్లకు మిర్చి బండ్లకు అమ్ముకోవడం వల్లవ్యర్థం అవుతాయని అదే కింది తరగతి వాళ్లకి అందిస్తే వారికి ఉపయోగపడతాయని అన్నారు దీన్ని గమనించి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠ్యపుస్తకాలు వృధా చేయకుండా మాకు తెలియజేస్తే మేము అవసరం ఉన్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ అందిస్తామని తెలిపారు ఈ కింది నెంబర్లకు ఫోన్ చేయగలరు సెల్ 9959922361 ,9603577635 అమ్మ ఫౌండేషన్ కి అందించండి మరొకరికి ఉపయోగపడే విధంగా మేము అందజేస్తాం రేపటి భావి భారత పౌరులను తీర్చిదిద్దండి భారతదేశంలో ప్రతి ఒక్కరు ఉన్నతంగా చదువుకొని నిరక్షరాస్యత 100% లేకుండా చేయాలని ప్రతి ఒక్కరి బాధ్యత మీ వంతు బాధ్యతగా సహకారం అందించాలన్నారు.



# సంపాదకీయం

హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రగామి పృథ్వీరాజ్

పృథ్వీరాజ్ కపూర్ భారతీయ థియేటర్ కు ఆద్యుడు. హిందీ సినీ పరిశ్రమలో పేరొందిన నటుడు. కపూర్ వంశ పితామహుడు, ఆయనకు సంబంధించి ఐదు తరాలు హిందీ సినిమా రంగం (బాలీవుడ్) లో నటించడం విశేషం. పృథ్వీరాజ్ 1906, నవంబరు 3న పాకిస్తాన్ లోని లయాల్‌పూర్ వద్ద (ఇప్పుడు ఫైసలాబాద్) ఉన్న సముంద్రీలో మధ్య తరగతి, హిందూ ఖత్రి కుటుంబంలో జన్మించాడు. పృథ్వీరాజ్ పంజాబీ, హిందీ భాషలు మాట్లాడేవాడు. కపూర్ కుటుంబం పంజాబీ హిందూ మూలానికి చెందిన కుటుంబం. పృథ్వీరాజ్ కపూర్ ఈ కుటుంబం నుంచి మొట్టమొదటి సినిమా నటుడు. పాకిస్థానీ పంజాబ్ లోని సముంద్రి పట్టణంలో 1906లో జన్మించారు పృథ్వీరాజ్. ఆయన తండ్రి బసవేశ్వరనాథ్ కపూర్ పేష్వార్ లో భారత ఇంపీరియల్ పోలీస్ శాఖలో పోలీసు అధికారిగా పనిచేశాడు. పృథ్వీరాజ్ తాత సముంద్రి పట్టణానికి తహశీల్దారుగా వ్యవహరించేవారు. తన స్వస్థలమైన లిల్లాపూర్, పెషావర్లలో థియేటర్ ఆర్టిస్ట్ గా తన నటనా వృత్తిని ప్రారంభించాడు. 1928 లో, పృథ్వీరాజ్ తన అత్త నుండి అరువు తెచ్చుకున్న కొంత డబ్బుతో బొంబాయికి (ఇప్పుడు ముంబై) వెళ్లి ఇంపీరియల్ ఫిల్మ్ కంపెనీలో చేరాడు. సంస్థలో సినిమాల్లో చిన్న పాత్రలు చేయడం ప్రారంభించాడు. 1929 లో కపూర్ తన మూడవ చిత్రం సినిమా గర్ల్ లో మొదటి ప్రధాన పాత్రను పొందాడు. దో ధారి తల్వార్ , షేర్-ఎ-అరా బి మరియు ప్రిన్స్ విజయ కుమార్ వంటి తొమ్మిది నిశ్శబ్ద చిత్రాలలో పృథ్వీరాజ్ నటించాడు. 1931 లో, భారత దేశంలో మొట్టమొదటి టాకీ, “ఆలం అరా” విడుదలైంది. ఆ చారిత్రక చిత్రంలో కపూర్ సహాయక పాత్ర పోషించాడు. ప్రఖ్యాత థియేటర్ నటుడిగా, పృథ్వీరాజ్ బ్రిటిష్ ప్లేహౌస్ అయిన గ్రాంట్ ఆండర్సన్ థియేటర్ కంపెనీలో చేరాడు. ఆయన చేరిన వెంటనే కంపెనీ ఇంగ్లాండ్ కు మారింది. 1946 లో, పృథ్వీరాజ్ కపూర్ పృథ్వీ థియేటర్స్ అనే థియేటర్ సంస్థను స్థాపించాడు, పృథ్వీరాజ్ పృథ్వీ థియేటర్లలో పెట్టుబడులు పెట్టాడు, ఇది భారతదేశం అంతటా చిరస్మరణీయమైన ప్రదర్శనలను అందించింది. ఆ నాటకాలు అత్యంత ప్రభావవంతమైనవి. భారత స్వాతంత్ర్య ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి యువతను ప్రేరేపించాయి. 16 సంవత్సరాల కాలంలో థియేటర్ 2,662 ప్రదర్శనలను ప్రదర్శించింది. ఇందులో పృథ్వీరాజ్ ప్రధాన నటుడిగా నటించాడు. 1996 లో, థియేటర్ యొక్క గోల్డెన్ జూబ్లీలో, ఇండియన్ పోస్ట్ రెండు రూపాయల పోస్టల్ స్టాంప్‌ను జారీ చేసింది. భారతీయ సినిమా 100 సంవత్సరాల సందర్భంగా, మరొక తపాలా బిళ్ళను ఇండియా పోస్ట్ 3 మే 2013 న విడుదల చేసింది. ఆయన ప్రసిద్ధ నాటకాల్లో ఒకటైన ఒక ముస్లిం మరియు హిందూ స్నేహితుడి కథ, 13 ఏప్రిల్ 1947 న ప్రారంభమైన “పఠాన్” నాటకం. అది ముంబైలో దాదాపు 600 సార్లు వేదికపై ప్రదర్శించ బడింది. 1950 దశాబ్దం చివరి నాటికి, ట్రావెలింగ్ థియేటర్ యుగం, సినిమా ప్రభావ కారణంగా అంతిమ దశకు చేరుకుంది. క్రమంగా పృథ్వీ థియేటర్ కార్యకలాపాలను నిలిపి వేసాడు. తన సొంత కుమారులతో సహా చిత్ర నిర్మాతల నుండి అప్పుడప్పుడు ఆఫర్లను అంగీకరించాడు. తన కుమారుడు రాజ్ కపూర్ తో కలిసి 1951 చిత్రం అవారాలో కనిపించాడు. తరువాత, పృథ్వీ థియేటర్ ఇండియన్ షేక్స్పియర్ థియేటర్ సంస్థ “షేక్స్పియెర్నా” తో విలీనం అయ్యింది. సంస్థ 5 నవంబర్ 1978 న ముంబైలో పృథ్వీ థియేటర్ ప్రారంభోత్సవంతో శాశ్వత గృహాన్ని పొందింది. ఆయన చిత్రాలలో ఒకటి, కల్ ఆజ్ అవుర్ కల్ , కపూర్ కుటుంబానికి చెందిన మూడు తరాలు – కుమారుడు రాజ్ కపూర్, మనవడు రణధీర్ కపూర్ మరియు పృథ్వీరాజ్. పృథ్వీరాజ్ తండ్రి, దేవాన్ బాషేశ్వర్నాథ్ కపూర్ కూడా రాజ్ కపూర్ చిత్రం అవారాలో అతిథి పాత్రలో నటించారు.పృథ్వీరాజ్ ముగ్గురు కుమారులు రాజ్ కపూర్, షమ్మీ కపూర్, శశి కపూర్ లు గొప్ప నటులే. భారతీయ సినిమా చరిత్రలో రాజ్ కపూర్ ను “ది గ్రేటెస్ట్ షోమాన్”గా అభివర్ణిస్తారు. రాజ్ కపూర్ బాలీవుడ్ లో ప్రసిద్ధ నటుడే గాక, నిర్మాత, దర్శకునిగా కూడా మంచి కృషి చేశాడు. రాజ్ కపూర్ కుమారులు రణధీర్ కపూర్, రిషి కపూర్ లు బాలీవుడ్ లో మంచి నటులుగా గుర్తింపు తెచ్చుకోగా, చిన్న కుమారుడు రాజీవ్ కపూర్ మాత్రం అంతగా రాణించలేదు. శశి కపూర్ కుమార్తె సంజన కపూర్ కూడా నటిగా మంచి గుర్తింపే తెచ్చుకున్నది. కానీ ఆమె చాలా తక్కువ సినిమాల్లో నటించింది. రణధీర్ కపూర్ నటి బబితాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు కరిష్మా కపూర్, కరీనా కపూర్. ఇద్దరు బాలీవుడ్ లో బాగా రాణించినవారే. కరీనా మాత్రం ఇప్పటికి టాప్ హీరోయిన్ గా కొనసాగుతున్నది. రిషి కపూర్ నటి నీతూ సింగ్ ను వివాహం చేసుకున్నాడు. రణబీర్ కపూర్ వీరి కుమారుడే. బాలీవుడ్ లో అగ్ర కథానాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందాడు రణబీర్.రాజకపూర్ కూతురు రితుకపూర్, రంజన్ నందల కుమారుడు నిఖిల్ నంద– అమితాబ్ బచ్చన్, జయ బచ్చన్ ల కుమార్తె శ్వేత బచ్చన్ ను వివాహం చేసుకున్నాడు. అలా కపూర్ కుటుంబం భారత దేశంలో ఐదు తరాల సినీ కళాకారులను కలిగి ఉన్న ఏకైక కుటుంబంగా మిగిలి పోయింది.. ఆలం ఆరా (1931) (భారత మొదటి టాకీ సినిమా)బీ విద్యాపతి (1937)బీ సికందర్ (1941)బీ ఆవారా (1951)బీ ఆనంద్ మఠ్ (1952)బీ పర్దేశీ (1957)బీ మొఘల్ ఎ ఆజం (1960) (అక్బర్ చక్రవర్తి పాత్ర)బీ జిందగీ (1964)బీ ధాకూ మంగళ్.సింగ్ (1966)బీ హీర్ రాంఝా (1970)బీ కల్ ఆజ్ ఔర్ కల్ (1971)బీ సాక్షాత్కార – (కన్నడ) (1971)బీ తదితరాల్లో భిన్నమైన పాత్రలలో ప్రతిభ కనబరిచిన నటునిగా గుర్తింపు పొందాడు. ఆయన పంజాబీ చిత్రాలలో నానక్ దుఖియా సబ్ సంసార్ (1970) మరియు మేలే మిత్రాన్ దే (1972) లలో కూడా నటించాడు. మొఘల్ ఎ ఆజం (1960)లో అక్బర్ పాత్ర మరువ లేనిది. 1954 లో ఆయనకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ , మరియు 1969 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డులను ప్రదానం చేసింది. ఎనిమిదేళ్ల పాటు నామినేటెడ్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. 1972 మే 29న (వయసు 70) మరణించాడు. పృథ్వీరాజ్ కు కుమారులు షంషేర్ రాజ్ (షమ్మీ) మరియు బల్బీర్ రాజ్ (శశి) (వారు ప్రసిద్ధ నటులు, చిత్ర నిర్మాతలుగా మారారు), కుమార్తె ఉర్మిలా సియాల్. ఆయన 1949%-% రాష్ట్రపతి మెడల్‌బీ 1954%-% సంగీత నాటక అకాడమీబీ ఫెలోషిప్. (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1956- సంగీత నాటక అకాడమీ అవార్డు (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1969%-% భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ అవార్డులను అందు కున్నారు. ఆయనకు మరణానంతరం 1971 సంవత్సరానికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది.

# మళ్లీ తగ్గిన బంగారం ధర..



తొలి అడుగు, పసిడి ధర గణనీయంగా పెరుగుతూ రికార్డ్ స్థాయికి చేరుకుంది. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, గత కొన్ని రోజులుగా మళ్లీ బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి. మెల్లి మెల్లిగా పసిడి పరుగులు తగ్గించుకుంటూ కిందకు దిగి వస్తోంది. మన దేశంలో బంగారానికి ఎప్పుడూ డిమాండ్ ఎక్కువే.. ఇక పండుగలు, పెళ్లిళ్లు, ప్రత్యేక రోజులు ఇలా శుభకార్యం ఏదైనా సరే..చాలా మంది గోల్డ్ కొనుగోలు చేస్తుంటారు. అందుకే ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకుంటున్న రెండో దేశంగా భారత్ రికార్డులు సృష్టిస్తోంది. అయితే, ఇటీవలి కాలంలో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి.. పసిడి ధర గణనీయంగా పెరుగుతూ రికార్డ్ స్థాయికి చేరుకుంది. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, గత కొన్ని రోజులుగా మళ్లీ బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి. మెల్లి మెల్లిగా పసిడి పరుగులు తగ్గించుకుంటూ కిందకు దిగి వస్తోంది. భారతదేశం బులియన్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా రెండో తగ్గాయి. ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,747లు కాగా, అదే 22 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.8,934లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,310లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,650 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల రేటు రూ.95,500 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా 4ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,340, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది.

# లక్ష రూపాయల్లో లక్షణమైన ఈవీ బైక్స్..!



తొలి అడుగు, భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు సగటు సామాన్యుడు ఈవీ వాహనాల వినియోగానికి ముందుకు వస్తున్నాడు. అయితే ఈ ఈవీ వాహనాల్లో చాలా మంది ఈవీ స్కూటర్లనే కొనుగోలు చేస్తున్నారు. కానీ తాజాగా మార్కెట్‌లో ఈవీ బైక్‌లు సరసమైన ధరల్లో లాంచ్ కావడంతో వాటి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఏప్రిల్ 2025లో రిటైల్ గణాంకాల ఆధారంగా 58 శాతం వాటాతో ఈవీ మార్కెట్‌లో ద్విచక్ర వాహనాలు హల్‌చల్ చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలు, వాణిజ్య వాహనాలతో సహా మొత్తం ఈవీ విభాగం సంవత్సరానికి 17 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగం మొదటిసారిగా 1 మిలియన్ అమ్మకాలను సాధించింది. అలాగేసంవత్సరానికి 21 శాతం బలమైన వృద్ధిని చూసింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. కానీ మార్కెట్లో ఆల్-ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి. రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1 మోటర్ బైక్ ధర రూ. 90,000గా ఉంటుంది. రివోల్ట్ మోటార్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ విభాగంలో అగ్రగామిగా ఉంది. ఈ కంపెనీ ఐదు ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను అందిస్తుంది. రివోల్ట్ ఆర్‌వీ1, రివోల్ట్ ఆర్‌వీ1o, రివోల్ట్ బ్లేజ్‌ఎక్స్, రివోల్ట్ ఆర్‌వీ400 బీఆర్‌జెడ్, రివోల్ట్ ఆర్‌వీ400. రివోల్ట్ మోటార్స్ లైనప్‌లో అత్యంత సరసమైన వాహనం అయిన రివోల్ట్ ఆర్‌వీ1 నిలుస్తుంది. ఈ బైక్ 2.2 కేడబ్ల్యూహెచ్ లిథియం-అయాన్ బ్యాటరీ సామర్థ్యంతో 2.8 కేడబ్ల్యూహెచ్ మోటారును కలిగి ఉంది. ఆర్‌వీ 12 గంటల 15 నిమిషాల్లో 0-80 శాతం ఛార్జ్ అవుతుంది. అలాగే ఓ సారి చార్జ్ చేస్తే 100 కి.మీ.లేజ్ ఇస్తుంది. ఈ కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, బ్యాటరీపై 5 సంవత్సరాలు లేదా 75,000 కి.మీ.ల వారంటీని అందిస్తోంది. అలాగే ఛార్జర్‌పై 2 సంవత్సరాల వారెంటీ అందిస్తుంది. ఒబెన్ రోర్ ఈజెడ్ ఈవీ బైక్ ధర రూ. 90,000గా ఉంది. ఒబెన్ రోర్ ఈజెడ్ బైక్ 2.6 కేడబ్ల్యూహెచ్ 3.4 కేడబ్ల్యూహెచ్, 4.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్స్ వస్తుంది. 2.6 కేడబ్ల్యూహెచ్ మోడల్ ధర రూ. 90,000. ఈ బైక్ 52 శ్రీన్‌ఎం టార్క్ తో 7.5 కేడబ్ల్యూహెచ్ అవుట్‌పుట్‌తో వస్తుంది. ఈబైక్ 95 కిలోమీటర్ల వేగతంతో దూసుకుపోతుంది. కేవలం 3.3 సెకన్లలో 0 - 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైక్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 110 కి.మీ పరిధిని అందిస్తుంది. ఈ బైక్‌ను 2 గంటల్లో 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్‌కు 8 సంవత్సరాలు లేదా 80,000 కి.మీ క్లాస్-లీడింగ్ బ్యాటరీ వారంటీ ఉంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ ఈవీ బైక్ ధర రూ. 99,999గా ఉంది. ఈ బైక్ మూడు బ్యాటరీ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. 2.5 కేడబ్ల్యూహెచ్, 3.5 కేడబ్ల్యూహెచ్, 4.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎంపికల్లో ఈ బైక్‌ను కొనుగోలు చేయవచ్చు. 2.5 కేడబ్ల్యూహెచ్ వెర్షన్ ఓ సారి చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ అందిస్తుంది. అలాగే ఈ బైక్ 7 కేడబ్ల్యూ గరిష్ట శక్తిని అందుకుంటుంది. ఛార్జింగ్ విషయానికి వస్తే ఈ బైక్ 6.2 గంటల్లో 0 %-% 80 శాతం వరకు చార్జ్ అవుతుంది. ఈ బైక్ కేవలం 3.4 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఓలా ఎలక్ట్రిక్ ఈ బైక్‌కు 3 సంవత్సరాలు లేదా 50,000 కి.మీ బ్యాటరీ వారంటీని అందిస్తోంది.

# ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు భారీ దెబ్బ

తొలి అడుగు, ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఒజిఎల్)కు మహారాష్ట్ర రవాణా శాఖ ఊహించని షాక్ ఇచ్చింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు ఇచ్చిన 5,484 ఎలక్ట్రిక్ బస్సుల టెండర్‌ను రద్దు చేసింది. రూ.10 వేల కోట్ల విలువైన ఈ కాంట్రాక్టులో బస్సుల సరఫరాలో ఆలస్యం జరగడంతో ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ఆ రాష్ట్ర రవాణ శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. గడువులోగా బస్సులు డెలివరీ చేయకపోవడంతో టెండర్ రద్దు చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. 2024 జనవరిలో ఒలెక్ట్రాతో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 2,000 బస్సులను డెలివరీ చేయాల్సి ఉందన్నారు. వీటితో ప్రజలకు సేవలందించాలనుకున్నామన్నారు. కానీ ఇప్పటి వరకు ఓలెక్ట్రా కేవలం 220 బస్సులను మాత్రమే అందించిందని ఓ వార్త సంస్థతో పేర్కొన్నారు. ”2025 మే వరకు కనీసం 1200 బస్సులను అందిస్తారని భావించాము. ఇంకెంత కాలం ఎదురు చూడాలి. ఇప్పటికే పలు సార్లు నోటీసులు జారీ చేశాము. కాంట్రాక్టు రద్దు కోసం లీగల్ సలహా తీసుకుంటున్నాము.’ అని సర్నాయక్ వెల్లడించారు. మహారాష్ట్ర రవాణ శాఖ నుంచి భారీ కాంట్రాక్టు రద్దు అయ్యిందన్న వార్తలతో ఒలెక్ట్రా షేర్ భారీగా పతనమయ్యింది. ఇంట్రాడేలో ఏకంగా 14 శాతం క్షీణించి రూ.1,160 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత కొంత కోలుకుని తుదకు 6.65 నష్టంతో రూ.1,255.90 వద్ద ముగిసింది. విద్యుత్ బస్సుల సరఫరాలో విఫలమైన ఒలెక్ట్రాకు ఏడు సార్లు షోకాజు నోటీసులు జారీ చేశారు. ఒప్పంద ఉల్లంఘనలు, ఆలస్యం కారణంగా సుమారు రూ.4 కోట్ల జరిమానాలు కూడా విధించారనే రిపోర్టులు ఆ కంపెనీ షేర్‌పై ప్రతికూలతను పెంచాయి.

# పురుగులున్నాయని ఈ పండును పడేస్తున్నారా..



తొలి అడుగు, మేడిపండు.. ఈ పండు గురించి దాదాపు అందరికీ తెలుసు. ఎలాగంటే.. మేడిపండు చూడు..మేలమై ఉండును..పొట్ట విప్పి చూడు పురుగులుండును..అనే వేమన శతకం అందరూ చదివే ఉంటారు. ఈ పండు చూసేందుకు అచ్చం అంజీర పండులాగే ఉంటుంది. కానీ, మేడిపండును విప్పి తినకూడదు. ఎందుకంటే మేడిపండులో పురుగులు ఉంటాయి. కానీ, మేడిపండును ఒక సూపర్ ఫుడ్ అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మేడి పండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది. మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది.

# ఆరోగ్యానికి ఔషధ నిధి చెన్నంగి.. తింటే చెప్పలేనన్నీ లాభాలు..




తొలి అడుగు, వర్షంకాలం అంటేనే సీజనల్ వ్యాధుల భయం పట్టుకుంటుంది. వానలతో పాటుగానే ఈ సీజన్‌లో దోమలు, జ్వరాలు, జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు తరచూ వెంటాడుతుంటాయి. అయితే, ఇలాంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టేందుకు మన ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన ఔషధ మూలికా మొక్కలు అనేకం ఉన్నాయి. అందులో చెన్నంగి ఒకటి. దీనినే కసివింద అని అంటారు. ఈ మొక్కలోని ప్రతి భాగంగా ఆరోగ్యానికి ఔషధంగా పనిచేస్తుంని ఆయుర్వేద ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. చెన్నంగి.. దీన్నే కసివింద అని కూడా అంటారు..చెన్నంగి ఆకులతో పచ్చడి చేసుకుని తింటే..నోటికి రుచిస్తుంది. జ్వరంతో నోటి రుచి కోల్పోయిన వారికి ఈ చట్నీ తిరిగి రుచి తెలిసేలా చేస్తుంది. ఎన్నో ఔషధ గుణాలను కలిగిన చెన్నంగిలో చిన్న కసివింద, పెద్ద కసివింద అని రెండు రకాల చెట్లు ఉంటాయి. దీనిని చిన్న చెన్నంగి, పెద్ద చెన్నంగి అని కూడా పిలుస్తారు. చిన్న చెన్నంగిని ఉపయోగించి కడుపులో ఉండే వ్యర్థాలను బయటకు పంపించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కసివింద చెట్టు రసం చేదుగా ఉండి వేడిని కలిగిస్తుంది. దీనిలోని గుణాలు వాతాన్ని, విషాన్ని హరించే శక్తి ఈ కసివింద చెట్టుకు ఉంది. గాయాలను, వ్రణాలను, చర్మ రోగాలను నయం చేయడంలో ఈ మొక్క ఎంతగానో ఉపయోగపడుతుంది. కసివింద చెట్టు ఆకులను వెన్నతో నూరి చచ్చుబడిన పక్షవాత భాగాలపైన ప్రతిరోజూ మర్దనా చేయడం వల్ల అవి పూర్వ స్థితికి చేరుకుంటాయి. కసివింద ఆకులను, వేరు బెరడును ఎండబెట్టి పొడిలా చేసుకుని తేనెను కలిపి లేపనంగా రాసుకోవడం వల్ల అనేక రకాల చర్మ వ్యాధులు, గాయాలు, వ్రణాలు తగ్గుతాయి. ఈ మొక్క పువ్వులను దంచి వస్త్రంలో వేసి రసాన్ని తీయాలి. ఈ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల పరిమాణంలో కంటిలో వేసుకుంటూ ఉంటే ఏడు రోజులల్లో రేచీకటి తగ్గుతుంది. కసివింద గింజలను దోరగా వేయించి పొడి చేసుకుని తగినన్ని పాలు, కండచక్కెర కలిపి కాఫీ లా తాగుతూ మూత్ర సంబంధిత రోగాలు తగ్గుతాయి. రక్తం కూడా శుద్ధి అవుతుంది. శరీరానికి ఏదైనా గాయం అయినప్పుడు ఆగకుండా రక్తం కారుతూ ఉంటే, ఈ చెట్టు ఆకులను దంచి కట్టుగా కట్టడం వల్ల గాయాల నుండి రక్తం కారడం తగ్గుతుంది. ఇలా కసివింద చెట్టుతో మనం బోలెడు ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ మొక్క ఎక్కడ కనిపించినా వదలకుండా ఇంటికి తెచ్చుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# పాస్తా వేడిగా కాదు.. ఫ్రిజ్‌లో ఉంచి 6-7 గంటల తర్వాత తిన్నారంటే..!

తొలి అడుగు, పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? మనకు తెలియదుగానీ.. కొన్ని ఆహారాలు శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. కానీ రోజువారీ జీవనంలో అన్నింటినీ కలిపేసి భోజనంలో వినియోగిస్తుంటాం. అందుకే ప్రతిరోజూ అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు ప్రతిదీ జాగ్రత్త తీసుకోవాలి. బెంగళూరు లాంటి నగరాల్లో అల్పాహారంగా పాస్తా తినడం సాధారణం. ఎందుకంటే ఉదయం జాబ్‌కి వెళ్లడం, పిల్లలను త్వరగా పాఠశాలకు పంపడం వంటి పనుల నుంచి టైమ్ సేవ్ చేయడానికి తక్షణ స్నాక్‌గా కూడా ఇది పని చేస్తుంది. పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాలోని గ్లైసెమిక్ కంటెంట్ డయాబెటిస్, బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ మీరు దీనిని ఉడికించి, చల్లబడిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో ఉంచి ఆ తర్వాత తీసుకుంటే మాత్రం ఆరోగ్యంపై దీని ప్రభావం అంతగా ఉండదు. పాస్తాను ఉడికించి కనీసం 7-8 గంటలు చల్లబరచడం వల్ల అది చాలా ఆరోగ్యకరమైనదిగా మారుతుది. మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మంచిది. పాస్తాను కనీసం 7-8 గంటలు చల్లబరచడం ద్వారా, దానిలోని రెసిస్టెంట్ స్టార్చ్ జీర్ణం కావడం సులభం అవుతుంది. వంటకం మొత్తం కేలరీల సంఖ్యను 30-50% తగ్గిస్తుంది. ఇది ఫైబర్ కంటెంట్‌ను కూడా పెంచుతుంది. ఇది డయాబెటిస్‌తో బాధపడేవారికి, బరువు తగ్గడానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇది చిన్న ప్రేగులలో పిండి పదార్థం చక్కెరగా విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. దీంతో ఇది నేరుగా పెద్ద ప్రేగులోకి కదులుతుంది. ఇది పేగులోని మంచి బ్యాక్టీరియాను షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తి చేయడానికి మరింత ప్రేరేపిస్తుంది. ఇది మొత్తం ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఉడికించిన పాస్తాను చల్లబరిచి తీసుకోవడం వల్ల తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. దీని వలన ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు సులభంగా జీర్ణమవుతాయి. భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచి, బయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది ఊబకాయం, జీవక్రియ సిండ్రోమ్, గట్ ఆరోగ్యాన్ని నివారించడంలోనూ సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

# పైల్స్ సమస్యతో ఇబ్బందిపడుతున్నారా..?



తొలి అడుగు, ప్రస్తుత రోజుల్లో చాలా మంది పైల్స్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఇది పెద్దవాళ్లలో గానీ, చిన్నపిల్లల్లో గానీ రావచ్చు. చాలా మంది పైల్స్ వల్ల మల విసర్జన చేసేటప్పుడు ఇబ్బంది పడతారు. కొందరు ఈ సమస్య తీవ్రమైనప్పుడు ఆపరేషన్ కూడా చేయించుకోవాల్సి వస్తుంది. కానీ కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే ఆపరేషన్ లేకుండానే ఈ సమస్య నుంచి సులభంగా బయటపడవచ్చు. మనం ఎక్కువసేపు కూర్చుంటే కడుపు సరిగ్గా పని చేయదు. దాని వల్ల మలద్వారం దగ్గర రక్తం తిరగడం తగ్గి పైల్స్, చర్మ సమస్యలు మొదలవుతయ్. ఇంకా కారం ఎక్కువగా తినడం వల్ల కూడా పైల్స్ వచ్చే అవకాశం ఎక్కువ. అలాంటి తిండి వల్ల కడుపులో వేడి పెరిగి ఈ సమస్య ఇంకా ఎక్కువైతుంది. పైల్స్ సమస్యకు ఇంటి చిట్కాలు చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి పాలలో నిమ్మరసం కలిపి తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. పాలు ఎక్కువగా కాకుండా తగిన మోతాదులో మాత్రమే నిమ్మరసంతో కలిపి తాగాలి. ఈ పద్ధతి పైల్స్ వల్ల కలిగే మంట, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. బొప్పాయి పండును ఎక్కువగా తినడం పైల్స్ సమస్యకు మంచిది. బొప్పాయిలో పైపిన్, యాంటీబాక్టీరియల్, యాంటీ ఫంగల్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి పైల్స్, మూలవ్యాధి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతాయి. ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. కూరగాయలు, గింజలు, పండ్లు ఎక్కువగా తినడం వల్ల కడుపు మంచిగా పని చేస్తుంది. పీచు వల్ల మల విసర్జన సాఫీగా జరుగుతుంది. మీరు స్వీట్ కార్న్ ను చాట్ గా లేదా ఇతర రూపాల్లో తినవచ్చు. ఇది కడుపుకు మంచిది. రుచికరంగా కూడా ఉంటుంది. ఇది పైల్స్ కి మంచి ఉపశమనాన్ని ఇస్తుంది. పైల్స్ ఉన్నవారు చక్కెరను ఎక్కువగా తీసుకోకూడదు. అలాగే ఎక్కువ నూనె, మసాలాలు కూడా వాడటం తగ్గించాలి. ఈ అలవాట్లను రెండు నుంచి మూడు నెలల పాటు పాటిస్తే సమస్య తగ్గుముఖం పట్టడం స్పష్టంగా కనిపిస్తుంది. ఇలాంటి చిన్న ఇంటి చిట్కాలు, సరైన ఆహారం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆపరేషన్ లేకుండానే సులభంగా పైల్స్ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు.

# తొక్కే కదా అని తీసిపారేయకండి..



తొలి అడుగు, దీంతో ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అనవసరంగా తినకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. కివి తొక్క శరీరంలో ఇన్సులిన్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, వాపు కూడా తగ్గుతుంది. కివీ పండు తొక్కలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి కూడా పనిచేస్తుంది. కివీ ఫ్రూట్స్.. వీటినే చైనీస్ గూస్బెర్రీస్ అని కూడా అంటారు..ఈ పండు పోషకాల గని.. కివీలో విటమిన్లు‌ూూ, జు, జ, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కాపర్, ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 సమృద్ధిగా నిండివున్నాయి. ఇది శరీరంలో కణజాల పెరుగుదల, మరమ్మత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కివీలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఈ అద్భుతమైన పండు ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, కేవలం పండు మాత్రమే కాదు..కివీ తొక్కలు కూడా బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కివి తొక్కలో పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కొవ్వును కరిగించడానికి పనిచేస్తుంది. దీంతో ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అనవసరంగా తినకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. కివి తొక్క శరీరంలో ఇన్సులిన్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, వాపు కూడా తగ్గుతుంది. కివీ పండు తొక్కలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి కూడా పనిచేస్తుంది. అయితే, కివి తొక్కను ఉపయోగించే ముందు పండును శుభ్రంగా కడగాలని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత దాన్ని జ్యూస్‌లా చేసుకుని తీసుకోవచ్చునని అంటున్నారు. లేదంటే తొక్కను ఎండబెట్టి మెత్తగా చేసుకుని కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు నిపుణులు

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# నాగార్జున అంత పెద్ద రిస్క్ చేస్తారా




తొలి అడుగు, సూపర్ స్టార్ రజనీకాంత్ జైలర్ 2లో నాగార్జునని విలన్ గా పరిగణిస్తున్నారనే గాసిప్ అభిమానుల్లో కొత్త డౌట్లు పుట్టిస్తోంది. ఆల్రెడీ కూలీలో నటిస్తుండగా వెంటనే అదే కాంబోలో ఇంకో సినిమా చేయడం నాగ్ కోణంలో చూసుకుంటే రిస్క్ అవుతుంది. ఎందుకంటే వందో మూవీ దగ్గరవుతున్న తరుణంలో ఇప్పటికే ఒకే ఏడాదిలో రెండు స్పెషల్ రోల్స్ చేశారు. కూలి కాకుండా కుబేరలోనూ ఆయన సోలో హీరో కాదు. ఒకదాంట్లో మామ మరొక దాంట్లో అల్లుడు టైటిల్ రోల్స్ చేస్తున్నారు. అలాంటప్పుడు జైలర్ 2లో ప్రతినాయకుడు అంటే ఫ్యాన్స్ నుంచి అంత సానుకూల స్పందన రాకపోవచ్చు. ప్రస్తుతానికిది పుకారనే చెప్పాలి.నా సామిరంగా తర్వాత నాగ్ మళ్ళీ ఒక్కడే హీరోగా కనిపించలేదు. అభిమానుల్లో ఈ అసంతృప్తి ఉంది. కూలి, కుబేర మీద ఎంత బజ్ ఉన్నా వాళ్ళు కోరుకుంటున్నది అలా కాదు. తండేల్ తో నాగచైతన్య ఫామ్ లోకి వచ్చాడు. లెనిన్ చూస్తుంటే అఖిల్ కు మొదటి సూపర్ హిట్టు దక్కేలా ఉంది. సుమంత్ కు అనగనగా చాలా పేరు తీసుకొస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో నాగార్జున సైతం లైన్ లోకి వచ్చేస్తే అక్కినేని ఫ్యాన్స్ కు పండగే. జైలర్ 2లో విలన్ అంటే దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ చాలా వయొలెంట్ గా డిజైన్ చేసి ఉంటాడు. దానికి నాగ్ ఎంత వరకు రైట్ ఛాయస్ అనేది సులభంగా నిర్ణయించుకునేది కాదు. అసలు కూలిలో కూడా రోలెక్స్ లాంటి క్యారెక్టరైజేషన్ వల్లే నాగ్ ఒప్పుకున్నాడనేది ఎప్పుడో బయటికొచ్చిన మ్యాటర్. దానికి తగ్గట్టే టీజర్ లో ఆయన బ్యాక్ విజువల్ బాగా వైరలయ్యింది. ఫామ్ లోకి వస్తున్న టైంలో జైలర్ 2 లాంటి వాటిలో నెగటివ్ షేడ్స్ ఉన్న రోల్స్ చేయడం అంత సేఫ్ కాకపోవచ్చు.

తొలి అడుగు, నాయగన్.. ఇండియన్ సినిమా హిస్టరీలోనే గ్రేటెస్ట్ ఫిలిమ్స్‌లో ఒకటి. 'టైమ్' సంస్థ ప్రకటించిన ప్రపంచ అత్యుత్తమ వంద చిత్రాల జాబితాలో చోటు దక్కించుకున్న ఘనత ఈ సినిమా సొంతం. అంత గొప్ప సినిమాను అందించిన మణిరత్నం, కమల్ హాసన్ జోడీ నుంచి 37 ఏళ్ల పాటు మరో సినిమా రాకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయమే. ఎట్టకేలకు వీరి కలయికలో 'థగ్ లైఫ్' రాబోతోంది. జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాల మధ్య ఈ చిత్రం విడుదల కానుంది. రిలీజ్ దగ్గర పడుతుండగా.. ఈ సినిమా కథ గురించి దర్శకుడు మణిరత్నం ఆసక్తికర విషయం వెల్లడించారు. దీనికి మూల కథ రాసింది కమల్ హాసనేనట. ఆయన కథను తాను మార్చి 'థగ్ లైఫ్'గా తీసినట్లు ఆయన తెలిపారు.కమల్ 'అమర్ హై' పేరుతో రాసిన ఓ స్క్రిప్టును కొన్నేళ్ల ముందు తాను చదివానని.. అందులో ఒక పాయింట్ తనకు బాగా నచ్చిందని మణిరత్నం తెలిపారు. ఆ పాయింట్ పట్టుకుని.. దానికి 'నాయగన్' తరహా ట్రీట్మెంట్ ఇచ్చి 'థగ్ లైఫ్' కథను తీర్చిదిద్దినట్లు మణిరత్నం వెల్లడించారు. కాబట్టి ఈ సినిమాకు మూల కథ క్రెడిట్ కమల్‌కే దక్కుతుందని ఆయన తెలిపారు. సినిమాలో 'నాయగన్' ఛాయలు ఉంటాయని ఆయన చెప్పకనే చెప్పేశారు. కమల్ గొప్ప నటుడే కాదు.. మేటి రచయిత, దర్శకుడు కూడా. 'దశావతారం', 'ఉత్తమ విలన్' సహా పలు చిత్రాలకు ఆయన కథ అందించారు. 'హేరామ్','విశ్వరూపం' సహా కొన్ని చిత్రాలను డైరెక్ట్ చేశారు.

# 'థగ్ లైఫ్' ఒరిజినల్ స్టోరీ ఎవరిది?







# ఆకాశాన్ని ఎంతకని వెలకడతారు?

తొలి అడుగు, రాబిన్‌హుడ్ తరహా పాత్రలో పవన్‌కల్యాణ్ నటించిన ప్రతిష్టాత్మక పానిండియా జానపద చిత్రం 'హరి హర వీరమల్లు'. నిధి అగర్వాల్ కథానాయిక. జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఎ.దయాకర్‌రావు నిర్మించిన ఈ చిత్రం జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటికే ఈ సినిమాలోని మూడు పాటల్ని మేకర్స్ విడుదల చేయగా, చెన్నైలో ఘనంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సినిమాలోని నాలుగో గీతాన్ని విడుదల చేశారు. కథానాయిక నిధి అగర్వాల్, సమర్పకుడు ఏ.ఎం.రత్నం, దర్శకుడు జ్యోతికృష్ణ, నటులు సత్యరాజ్, నాజర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సినిమా విజయం పట్ల వారంతా నమ్మకం వెలిబుచ్చారు. ఇక పాట విషయానికొస్తే.. 'తార తార నా కళ్ళు.. వెన్నెల పూత నా ఒళ్ళు.. ఆకాశాన్ని ఎంతకనీ వెలకడతారు.' అంటూ సాగిన ఈ గీతాన్ని శ్రీహర్ష రాయగా, ఎం.ఎం.కీరవాణి స్వరపరిచారు. లిప్సిక భాష్యం, ఆదిత్య అయ్యంగార్ అలపించారు.

పవన్‌కల్యాణ్, నిధి అగర్వాల్‌పై చిత్రీకరించిన ఈ పాట ప్రేక్షకులకి కొత్త అనుభూతిని కలిగించేలా ఉంది. రాజుల కాలంనాటి వాతావరణాన్ని ఈ పాటలో అద్భుతంగా ఆవిష్కరించారు.

# ఒక సినిమా 2 క్లైమాక్సులు



తొలి అడుగు, జూన్ 6 విడుదల కాబోతున్న బాలీవుడ్ మల్టీస్టారర్ హౌస్ ఫుల్ 5 దర్శక నిర్మాతలు ఒక వెరైటీ ప్రయోగం చేశారు. రెండు క్లైమాక్స్ లు షూట్ చేసి కొన్ని థియేటర్లలో ఒకటి, ఇతర స్క్రీన్లలో వేరొకటి ప్రదర్శించబోతున్నారు. ప్రపంచంలోనే ఇది మొదటిసారని ఇవాళ ట్రైలర్ లాంచ్ లో చెప్పడం చూసి అందరూ షాక్ తిన్నారు. రెండు వెర్షన్లకు సెన్సార్ విడివిడిగా చేయించడం విశేషం. అయితే ఎక్కడ ఏ క్లైమాక్స్ ఉందో సినిమా చూస్తే కానీ తెలియదట. ఉదాహరణకు ప్రసాద్ మల్టీప్లెక్స్ లో ఎండింగ్ ఒకలా ఉంటే దానికి దగ్గర్లో ఉండే పివిఆర్ పంజాగుట్టలో ఇంకోలా ఫినిషింగ్ ఉంటుందన్న మాట. రెండు షోలు చూస్తేనే తేడా తెలుస్తుంది.ఇలా ఎందుకు చేశారంటే కిక్కు కోసమని రవితేజ స్టైల్ లో చెబుతున్నారు. నిజానికి ఇలా రెండు క్లైమాక్స్ లు తీయడం ఇదేం మొదటిసారి కాదు. ఆల్ టైం క్లాసిక్ షోలే చివరి ఘట్టాన్ని రెండు రకాలుగా తీశారు. ఒకదాంట్లో అంజాద్ ఖాన్ ని సంజీవ్ కుమార్ చంపే సీన్ ఉంటే మరొకటి అంజాద్ ఖాన్ ని పోలీసులు అరెస్ట్ చేసినట్టుగా ఉంటుంది. సెన్సార్ అభ్యంతరం మేరకు రెండోదాన్ని లాక్ చేశారు నిర్మాత. యూట్యూబ్ లో ఈ వ్యత్యాసం చూడొచ్చు. కృష్ణ, నాగార్జున కలయికలో వచ్చిన వారసుడులో ముందు కృష్ణ చనిపోయినట్టుగా చూపిస్తారు. ఫ్యాన్స్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో తర్వాత హ్యాపీ ఎండింగ్ గా మార్చేశారు. ఇలా పలు ఉదాహరణలున్నాయి కానీ హౌస్ ఫుల్ 5 మాత్రం వీటికి భిన్నంగా ప్లాన్ చేసింది. అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితీష్ దేశముఖ్, జాక్వలిన్ ఫెర్నాండేజ్, జాకీ ష్రోఫ్, నానా పాటేకర్, జానీ లివర్, నర్గిస్ ఫక్రే, సోనమ్ బాజ్వా, ఫర్దీన్ ఖాన్, డినో మోరియా ఇలా చాలా పెద్ద క్యాస్టింగ్ నటించిన ఈ కామెడీ ఎంటర్ టైనర్ కు తరుణ్ మన్సుఖని దర్శకత్వం వహించారు.



# కోహ్లీతోనే మైండ్ గేమ్స్ ఆడిన సంతకాల స్టార్!

తొలి అడుగు, ఐపీఎల్‌లో దిగ్వేష్ సింగ్ రఠీ తన ప్రత్యేకమైన సెలబ్రేషన్స్‌తో పాపులర్ అయ్యాడు. కోహ్లీతో జరిగిన సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బౌలింగ్ చేస్తున్నప్పుడు కోహ్లీని ఉద్దేశించి చేసిన చర్య మైండ్ గేమ్స్ అని కొందరు అభిప్రాయపడుతుండగా, మరికొందరు గౌరవంగా భావిస్తున్నారు. ఐపీఎల్‌లో సంతకాల స్టార్, సైనింగ్ స్టార్ ఎవరంటే..? లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేష్ సింగ్ రఠీ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన ప్రదర్శన కంటే కూడా తన సంతకాల సెలబ్రేషన్స్, ఫైన్స్‌తోనే అతను ఎక్కువ ఫేమస్ అయ్యాడు. అఫ్‌కోర్స్ బౌలింగ్ కూడా చాలా బాగా వేశాడు. కానీ, సైనింగ్ సెలబ్రేషన్స్, అభిషేక్ శర్మతో గొడవ, ఒక మ్యాచ్ నిషేధంతో రఠీ పేరు మారమోగిపోయింది. తనకొచ్చిన ఐపీఎల్ ప్రైజ్ కంటే కూడా ఫైన్ ఎక్కువ కట్టాడంటూ అతనిపై జోకులు కూడా బాగానే పేలాయి. ఈ ప్లేయర్ మంగళవారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో కూడా తన స్లెడ్జింగ్ స్కిల్స్ చూపించే ప్రయత్నం చేశాడు. అది కూడా విరాట్ కోహ్లీ ముందు. ఆర్సీబీ బ్యాటింగ్ చేస్తున్న క్రమంలో అప్పటికే కోహ్లీ హాఫ్ సెంచరీ చేసి మంచి ఊపులో ఉన్నాడు. సరిగ్గా అదే టైమ్‌లో బౌలింగ్ వేసేందుకు వచ్చిన దిగ్వేష్.. బౌలింగ్ వేస్తూ సరిగ్గా బాల్ రిలీజ్ చేసే టైమ్‌లో ఆగిపోయాడు. కోహ్లీ అలాగే చూస్తూ నిల్చుండిపోయాడు. దిగ్వేష్ కూడా కోహ్లీ కళ్లలోకి సీరియస్‌గా చూసే ప్రయత్నం చేశాడు. కానీ, అక్కడుంది కోహ్లీని తేరుకొని.. లేదు లేదు.. అక్కడేదో తనను డిస్టబ్ చేసినట్లు కవర్ చేశాడు. దానికి కోహ్లీ నవ్వేయడంతో అంతా హమ్మయ్యా అనుకున్నారు. నిజానికి కోహ్లీ కాన్సన్‌ట్రేషన్‌ను దెబ్బతీసేందుకు దిగ్వేష్ మైండ్ గేమ్స్ ఆడినట్లు చాలా మంది అభిప్రాయపడుతున్నారు. కానీ, కొన్ని రోజుల క్రితం అందరితో చేసినట్లే కోహ్లీతో కూడా ఇలానే చేస్తావా అని ఓ ఇంటర్వ్యూలో దిగ్వేష్‌ను అడగ్గా.. చేయని అని తల అడ్డంగా ఊపాడు. అది కోహ్లీకి తనకున్న భయమో, గౌరవమో తెలియదు కానీ.. ఆర్సీబీపై దిగ్వేష్ ఎలాంటి అతి చేయలేదు. జితేష్ శర్మను అవుట్ చేసి నేలపై సంతకం చేస్తూ సెలబ్రేట్ చేసుకున్నప్పటికీ అది నో బాల్ కావడంతో.. చెక్ బౌన్స్ అయిందంటూ అంత



దిగ్వేష్‌ను సరదాగా ట్రోల్ చేశారు. అయితే.. కోహ్లీతో జరిగిన ఈ చిన్న సంఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# గుల్వీర్ సింగ్‌కు స్వర్ణం

తొలి అడుగు, అసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్ బోణి కొట్టింది. తొలిరోజే గుల్వీర్ సింగ్ స్వర్ణ పతకంతో మెరిశాడు. పురుషుల 10 వేల మీటర్ల పరుగును 28 నిమిషాల 38 నిమిషాల 63 సెకన్లలో ముగించి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ క్రమంలోనే గుల్వీర్ జాతీయ రికార్డు కూడా నెలకొల్పాడు. మెబుకి సుజుకీ(జపాన్) 28 నిమిషాల 43 నిమిషాల 84 సెకన్లతో ముగించి రజత పతకం, ఆల్బర్ట్ కిబిచి రోప్(బహ్రెయిన్) 28 నిమిషాల 46.82 సెకన్లతో కాంస్య పతకం గెలుచుకున్నాడు. తద్వారా ఈ టోర్నీ 10 వేల పరుగులో స్వర్ణం సాధించిన మూడో భారతీయుడిగా గుల్వీర్ రికార్డు నెలకొల్పాడు. అతడి కంటే ముందు హరి చంద్(1975), జీ. లక్ష్మణన్(2017)లు ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పసిడితో పోడియం మీద భారత పతాకాన్ని రెపరెపలాడించారు. గుల్వీర్ సింగ్ మరో పతకం సాధించే అవకాశం కూడా ఉంది. 30న జరిగే పురుషుల 5వేల మీటర్ల ఫైనల్లో అతను పాల్గొననున్నాడు. 5 వేల మీటర్ల రేసులో గుల్వీర్‌కు మంచి రికార్డు ఉంది. ఇక పురుషుల 20 కి.మీ నడకలో సెర్విన్ సెబాస్టియన్ 1 గంట 21 నిమిషాల 13.60 సెకన్లు కాంస్యం సాధించాడు. చైనాకు చెందిన వాంగ్ జావోజావో 1 గంట 20 నిమిషాల 36.90 సెకన్లు స్వర్ణ పతకం అందుకోగా.. జపాన్‌కు చెందిన కెంటో యోషికావా 1 గంట 20 నిమిషాల 44.90 సెకన్లు రజతం దక్కించుకున్నాడు. మహిళల జావెలిన్‌త్రోలో అన్నురాణి తృటిలో కాంస్యం పతకం చేజార్చుకుంది. అన్నురాణి బెస్ట్ త్రో 58.30 మీటర్లు కాగా.. 64 సెంటీమీటర్ల తేడాతో నాలుగో స్థానంలో నిలిచి మెడల్‌ను మిస్ చేసుకుంది. జపాన్‌కు చెందిన సే టకేమోటో (58.94 మీటర్లు) కాంస్య పతకం సాధించింది. సు లింగ్డాన్ (చైనా.. 63.29 మీటర్లు) స్వర్ణం, మోమోన్ ఉడా (జపాన్.. 59.39 మీటర్లు) రజత పతకాలు అందుకున్నారు.

# రెండో రౌండ్‌కు సింధు, ప్రణయ్



తొలి అడుగు, సింగపూర్ ఓపెన్ సూపర్-750లో భారత బ్యాడ్మింటన్ స్టార్లు పివి సింధు, హెచ్‌ఎస్ ప్రణయ్ ముందంజ వేయగా.. కిరణ్ జార్జ్, ప్రియాన్షు రాజ్‌వత్ తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. మహిళల సింగిల్స్‌లో పివి సింధు 21-14, 21-9తో కెనడా షట్లర్ వాంగ్‌ను చిత్తు చేసింది. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ తనకంటే మెరుగైన ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన రస్మస్ జెమ్కేపై 19-21, 21-16, 21-14తో మూడుసెట్ల హొరాహొరీ పోరులో విజయం సాధించాడు. తొలి గేమ్ కోల్పోయిన ప్రణయ్.. వరుసగా రెండు సెట్లలో పైచేయి సాధించి విజేతగా మ్యాచ్ ముగించాడు. తదుపరి రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టోవ్ పొపోవ్‌ను ప్రణయ్ ఎదుర్కోనున్నాడు. ఇతర పోటీల్లో మాళవికా బన్సోద్, అన్మోల్ ఖార్బ్, ప్రియాన్షు రజావత్, కిరణ్ జార్జ్‌లు తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. మలేషియా మాస్టర్స్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన పీవీ సింధు ఈసారి అదరగొట్టింది. సింధు రెండో రౌండ్‌లో టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన చెన్ యూ ఫెయా(చైనా)తో తలపడనుంది. గత సీజన్ నుంచి ఒక్క టైటిల్ గెలుపొందని సింధు.. సింగపూర్ ఓపెన్‌లో విజేతగా నిలవాలనే కసితో ఉంది.

# పంత్ శాలరీ భారీగా కోత పడిందిగా.. చేతికందేది ఎంతో తెలిస్తే షాకే?



తొలి అడుగు, ఒక ఆటగాడు టోర్నమెంట్‌కు ముందు గాయపడి, సీజన్ మొత్తం దూరమైతే, అతనికి ఎలాంటి చెల్లింపు ఉండదు. అయితే, టోర్నమెంట్ మధ్యలో గాయపడితే, ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా లేదా పూర్తి జీతం చెల్లించే విధానాలు కూడా ఫ్రాంచైజీల ఒప్పందంపై ఆధారపడి ఉంటాయి. ఐపీఎల్ 2025 మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రిషబ్ పంత్‌ను రూ. 27 కోట్లకు కొనుగోలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా పంత్ నిలిచాడు. అయితే, పంత్‌కు ఈ మొత్తం రూ. 27 కోట్లు పూర్తిగా చేతికి అందవు అని మీకు తెలుసా. ప్రస్తుతం ఐపీఎల్ లీగ్ దశ మ్యాచ్‌లు ముగిశాయి. ప్లే ఆఫ్స్ రేపట నుంచి మొదలుకానున్నాయి. అయితే, రిషబ్ పంత్ కెప్టెన్సీలోనే లక్నో సూపర్ జెయింట్స్ టీం ప్లే ఆఫ్ చేరుకోలేకపోయింది. దీంతో పంత్ శాలరీపైనా ఎఫెక్ట్ పడిందంటూ నెటిజన్లు మాట్లాడుకుంటుకున్నారు. భారత ప్రభుత్వం విధించే ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం, ఐపీఎల్ ఆటగాళ్ల జీతాలపై పన్ను విధించబడుతుంది. పంత్ అందుకునే రూ. 27 కోట్ల జీతంపై 30 శాతం ఆదాయపు పన్ను, 25 శాతం సర్ఛార్జి (కొన్ని సందర్భాలలో), 4 శాతం సెస్ వర్తిస్తాయి. ఈ పన్నులు, సెస్సులు పోను పంత్ చేతికి వచ్చే మొత్తం దాదాపు రూ. 16.47 కోట్ల నుంచి రూ. 18.9 కోట్లు వరకు ఉండవచ్చు. ఆటగాళ్ల జీతాలపై 30% ఆదాయపు పన్ను వసూలు చేస్తారు. అంటే, రూ. 27 కోట్లలో దాదాపు రూ. 8.06 కోట్లు ఆదాయపు పన్నుకే చెల్లించాల్సి ఉంటుంది. సర్ఛార్జి పంత్ వంటి అధిక ఆదాయం ఉన్న ఆటగాళ్లకు వర్తించే సర్ఛార్జి 25% వరకు ఉంటుంది. ఇది పన్ను మొత్తానికి అదనంగా విధిస్తారు. సెస్ విద్యా సెస్, ఆరోగ్య సెస్ వంటివి కూడా వర్తిస్తాయి. ఇవి సుమారు 4% వరకు ఉంటాయి. ఈ పన్నులు, సెస్సులు అన్నీ కలిపి తీసివేస్తే, పంత్‌కు చేతికి వచ్చే మొత్తం గణనీయంగా తగ్గుతుంది. ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఆటగాళ్ల జీతాలను ఒకేసారి చెల్లించవు. సాధారణంగా, 15-65-20 ఫార్ములాను అనుసరిస్తుంటాయి. అయితే, బీసీసీఐ నిబంధనల ప్రకారం, ఫ్రాంచైజీలు తమ సౌలభ్యాన్ని బట్టి ఒకేసారి లేదా రెండు, మూడు వాయిదాలలో పూర్తి జీతాన్ని చెల్లించవచ్చు. కాగా, మీడియా నివేదికల ప్రకారం, రిషబ్ పంత్ ఐపీఎల్ జీతం రూ. 15.52 కోట్లుగా ఉంటుందని చెబుతున్నారు. రిషబ్ పంత్ ప్రయాణం, బస, మేనేజర్ ఫీజులు మొదలైన భాగాలను విడిగా క్లెయిమ్ చేస్తే దాదాపు రూ.1 కోటి పన్ను ఆదా చేయవచ్చు. ఈ సందర్భంలో అతని జీతం రూ.16.47 కోట్లు అవుతుందని చెబుతున్నారు. ఒక ఆటగాడు టోర్నమెంట్‌కు ముందు గాయపడి, సీజన్ మొత్తం దూరమైతే, అతనికి ఎలాంటి చెల్లింపు ఉండదు. అయితే, టోర్నమెంట్ మధ్యలో గాయపడితే, ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా లేదా పూర్తి జీతం చెల్లించే విధానాలు కూడా ఫ్రాంచైజీల ఒప్పందంపై ఆధారపడి ఉంటాయి. భారత ఆటగాళ్లు టీమిండియా తరపున ఆడుతూ గాయపడితే, బీసీసీఐ బీమా పాలసీ ప్రకారం పూర్తి జీతం పొందుతారు. కాబట్టి, రిషబ్ పంత్ రూ. 27 కోట్లకు కొనుగోలు చేయబడినప్పటికీ, పన్నుల భారం, చెల్లింపు విధానాల కారణంగా అతని చేతికి వచ్చే మొత్తం వేలం ధర కంటే గణనీయంగా తక్కువగా ఉంటుంది.

# తొలి మ్యాచ్‌కి ముందే టీమిండియాకు బిగ్ షాక్..?

తొలి అడుగు, ఇంగ్లాండ్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టులో పలువురు ఆటగాళ్లు (యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్ వంటివారు) ఇప్పటికే అక్కడకు చేరుకుని పరిస్థితులకు అలవాటు పడుతున్నారు. ఐపీఎల్ తర్వాత రెడ్-బాల్ క్రికెట్‌కు మారడానికి, ఇంగ్లాండ్ పరిస్థితులకు అలవాటు పడటానికి ఈ వార్మప్ మ్యాచ్‌లు కీలకం. ఇంగ్లాండ్‌తో జరగనున్న కీలకమైన టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియాకు ఓ షాక్ తగలనుంది. భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా నియమితుడైన శుభ్‌మన్ గిల్.. రెండవ వార్మప్ మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడం, ఫైనల్ మ్యాచ్ తేదీ దీనికి ప్రధాన కారణం. భారత జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో మే 30 నుంచి రెండు నాలుగు రోజుల వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. రెండవ వార్మప్ మ్యాచ్ జూన్ 6న నార్తాంప్టన్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో గిల్ ఇండియా 'ఎ' జట్టులో భాగం కావాల్సి ఉంది. అయితే, గిల్ నాయకత్వంలోని గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఐపీఎల్ ఫైనల్ జూన్ 3న జరగనుంది. ఒకవేళ గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే, జూన్ 3న ఫైనల్ ఆడి, జూన్ 6న వార్మప్ మ్యాచ్ ఆడటం గిల్‌కు చాలా కష్టమవుతుంది. దీంతో, టీమ్ మేనేజ్‌మెంట్ గిల్‌కు కొంత విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. సుదీర్ఘమైన 46 రోజుల ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, గిల్ పూర్తిగా విశ్రాంతి తీసుకోవడం అవసరమని బీసీసీఐ భావిస్తోంది. అందుకే, అతను రెండవ వార్మప్ మ్యాచ్‌కు దూరంగా ఉండే అవకాశం ఉందని అంటున్నారు.

రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన నేపథ్యంలో, 25 ఏళ్ల శుభ్‌మన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు 37వ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. అతని నాయకత్వంలోనే భారత జట్టు ఇంగ్లాండ్‌తో జూన్ 20న హెడ్డింగ్లీలో ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్, అలాగే కొన్ని టీ20 మ్యాచ్‌లలో భారత జట్టుకు నాయకత్వం వహించిన అనుభవం గిల్‌కు ఉంది. అయితే టెస్టుల్లో కెప్టెన్‌గా అతనికి ఇదే మొదటిసారి. ఇంగ్లాండ్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టులో పలువురు ఆటగాళ్లు (యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్ వంటివారు) ఇప్పటికే అక్కడకు చేరుకుని పరిస్థితులకు అలవాటు పడుతున్నారు. ఐపీఎల్ తర్వాత రెడ్-బాల్ క్రికెట్‌కు మారడానికి, ఇంగ్లాండ్ పరిస్థితులకు అలవాటు పడటానికి ఈ వార్మప్ మ్యాచ్‌లు కీలకం. గిల్ దూరమైనప్పటికీ, ఇతర ఆటగాళ్లకు ఇది మంచి అవకాశం అవుతుంది. గిల్, సాయి సుదర్శన్ వంటి ఆటగాళ్లు మాత్రం ఐపీఎల్ ఫైనల్ ముగిసిన తర్వాతే జట్టులో చేరనున్నారు. జూన్ 20 నుంచి ప్రారంభమయ్యే ప్రధాన సిరీస్‌కు ముందు గిల్ విశ్రాంతి తీసుకుని, మంచి మానసిక, శారీరక స్థితితో సిద్ధమవుతాడని ఆశిద్దాం.